# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 126 | సోమవారం 05 -05 -2025 | పేజీలు : 12 | వెల - 3




## 10 నిమిషాలు 3 ప్రమాదాలు



- అతి వేగానికి ఐదు ప్రాణాలు బలి
- ఆగివున్న లారీని ఢీకొన్న కోడిగుడ్ల లారీ
- వెనుకే వచ్చి ఢీకొట్టిన మరో లారీ.. ముగ్గురి మృతి
- ట్రాఫిక్ జామ్‌తో 200 మీటర్ల వరకూ ఆగిన వాహనాలు
- లారీ వెనుక ఆగివున్న కారుని ఢీకొట్టిన మరో లారీ
- ఇద్దరి దుర్మరణం.. మరో ఇద్దరి పరిస్థితి విషమం
- ఒంగోలు వద్ద కొప్పోలు ఫ్లై ఓవర్ సమీపంలో ప్రమాదాలు



# విషం చిమ్ముదాం

## సర్కారుపై జగన్ 'ముఠా' వ్యూహం!

- వారాంతంలో హైదరాబాద్‌లో రహస్య భేటీలు
- కడప జిల్లాకు చెందిన మాజీ ఐఏఎస్ సారథ్యం
- రిటైర్డ్, ప్రస్తుత అధికారులతో మంత్రాంగం
- ముఠాలో సుమారు పాతికమంది సభ్యులు
- ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడమే అజెండా
- 'బ్యూరోక్రాట్' తెలివి తేటలన్నీ వాడాలని నిర?యం
- టికెట్ ఇస్తామనే హామీతో ఒక అధికారికి వల
- రాజధాని సమాచారమంతా చేరవేస్తున్న ఆ ఆఫీసర్

అసత్యాలు, అర్ధసత్యాలు, వక్రీకరణలు, లేని దురుద్దేశాలు అంటగట్టడం, కులాల మధ్య చిచ్చు పెట్టడం... విపక్షంలో ఉండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అజెండా ఇదే! దీనికోసం 'మేధావులు, తటస్థులు, మాజీ అధికారులు, సామాజిక వేత్తలు' అనే ముసుగులో తన సొంత సైన్యాన్ని ప్రయోగిస్తారు. 2014-19లో ఇదే చేశారు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నారు. ప్రభుత్వ విశ్వసనీయతపై విషం చిమ్మేందుకు తెరవెనుక తతంగం మొదలుపెట్టారు. జగన్ హయాంలో అడ్డగోలుగా మేళ్లు పొందిన పలువురు ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికార బృందం ఇందులో క్రియాశీలకంగా ఉంది. వీరిలో కొందరు రిటైర్డ్ అధికారులు కాగా... మరికొందరు ఇప్పటికీ సర్వీసులో ఉన్న వారే.చెందిన ఓ రిటైర్డ్ ఐఏఎస్... జగన్‌కు వీర భక్తుడు. ఎందరో సీనియర్లను పక్కనపెట్టి... ఆయనను జగన్ ప్రధాన పోస్టులో కూర్చోబెట్టారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై దాడి కుట్రల భేటీలకు ఆయనే సారథ్యం వహిస్తున్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలోని ఇద్దరు అధికారులకు ఒకరంటే మరొకరికి పడేది కాదు. ఇప్పుడు జగన్‌కోసం ఆ ఇద్దరూ ఒక్కటయ్యారు. ఇలా ఇద్దరితో మొదలైన బృందం ఇప్పుడు ఏకంగా పాతికకు చేరినట్లు తెలిసింది. ప్రస్తుత ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తిగా ఉన్న వారు, ఇప్పటికే రిటైర్ అయి జగన్‌కోసం తెరవెనక పనిచేస్తున్న వారిని ఆ మాజీ ఐఏఎస్ పోగేశారు. ప్రతి వారాంతంలో హైటెక్ సిటీ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో హైదరాబాద్ రాయదుర్గంలోని ఓ ప్రముఖ అపార్ట్‌మెంట్‌ల సముదాయంలో వీరు భేటీ అయ్యేవారు. లిక్కర్, ఇసుక, సోషల్ మీడియా కేసుల్లో పలువురిని ఆ అపార్ట్‌మెంట్‌లోనే ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ప్రాంతం లో పోలీసుల నిఘా పెరగడంతో వేదిక మార్చేశారు. హైటెక్‌సిటీ ప్రాంతంలో ఓ ఫ్లాటు తీసుకొని అందులో భేటీ అవుతున్నారు.

**అంతా పకడ్బందీగా...** 'విష కూటమి' సభలు అత్యంత పకడ్బందీగా జరుగుతున్నాయి. అందుకు హాజరయ్యేవారెవరూ సెల్‌ఫోన్‌లు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలు తీసుకెళ్లకూడదని షరతు విధించారు. అలాగే... సొంత కార్లలో రావొద్దు. రిటైరైన వారిని, సర్వీసులో ఉన్న వారిని జగన్ ప్రేరేపిత సైన్యం తమ

## సరసాల సార్ సస్పెండ్!

- ఏపీటీడీసీ డివిజనల్ ఆఫీస్ అకౌంటెంట్ గంగి వెంకటేశ్వర్లుపై వేటు!
- భవానీపురం ప్రాంత మహిళతో రాసలీలలు!
- హరిత బెర్మ్ పార్క్, ఏపీటీడీసీ ప్రధాన కార్యాలయంలో కామకలాపాలు
- వెంకటేశ్వర్లును సస్పెండ్ చేసిన ఏపీటీడీసీ డివిజనల్ అధికారులు!
- నేడు సస్పెన్షన్ ఆర్డర్ అందచేత



# ఆక్రమణ చెర!

- దర్జాగా చెరువులు, ఏరులు కబ్జా!
- వాటిలో ఉద్యాన పంటల సాగు
- నీటి నిల్వలు లేక పడిపోతున్న భూగర్భజలాలు
- మళ్లీ బోర్లపై రానున్న నిషేధం!
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

బాపులపాడు మండలంలో కొత్తపల్లి, బిళ్లనపల్లి, మడిచర్ల, తదితర మెట్ట ప్రాంతాల్లోని చెరువులతో పాటు అధిక వర్షం పడితే పొలాలు ముంపునకు గురవకుండా వరదనీటిని తరలించే రామిలేరు ఆక్రమణకు గురైంది. - కొత్తపల్లిలో 14 ఎకరాల చెరువులో సుమారు నాలుగు ఎకరాలు కొందరు ఆక్రమించి ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. చెరువును ఆనుకుని ఉన్న స్వంత భూమి పట్టాదారు పాసుపుస్తకాల సహాయంతో ఈ భూమిని కూడా కలుపుకున్నారు. దీనిపై తహసీల్దార్ మురళీక ృష? పంచాయితీ అధికారులకు నోటీసులు జారీ చేసినా ఫలితం శూన్యం. - బిళ్లనపల్లి గ్రామంలో సుమారు ఐదు ఎకరాల విస్తీర?ంలోని గద్దె గౌరమ్మ కుంట చెరువు, 12.21 ఎకరాల్లోని జగన్‌మోహిని చెరువు, 12.51 ఎకరాల్లోని వినాయక చెరువు ఆక్రమించి గత ప్రభుత్వ హయాంలో మట్టితోలి చెరుకు లాంటి ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. మూడు చెరువుల్లో సుమారు 12 ఎకరాలకుపైగా జరిగిన ఆక్రమణలపై స్థానికులు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. - రామిలేరులో పల్లెర్లమూడి- శోభనాపురం మధ్యలో సుమారు ఎకరం పైగా ఆక్రమించి ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. గతేడాది ఇదే రామిలేరు వరద ఉధృతికి వేలాది ఎకరాలు నీట మునగడంతో పాటు జాతీయ రహదారిపై బొమ్ములూరు వద్ద మూడు అడుగుల మేర నీరు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. - బుడమేరు ఆక్రమణల వల్ల రంగయ్యప్పారావుపేట, ఓగిరాల గ్రామాలు రోజులు పాటు నీటమునిగి ప్రజలు ఇళ్లు ఖాళీ చేశారు.

## వైసీపీ సేవలో అధికారులు

- రోలుగుంట మండలం కొమరవోలులో పేరు మార్చని రైతు భరోసా కేంద్రం. భవనంపై తొలగించని మాజీ సీఎం జగన్ చిత్రం, నవరత్నాల లోగో
- ప్రభుత్వ కార్యాలయాలపై తొలగించని జగన్ బొమ్మలు, నవరత్నాల లోగోలు
- కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు
- అమలుకాని ప్రభుత్వ ఆదేశాలు




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి మరో నెల రోజుల్లో ఏడాది పూర్తవుతుంది. అయినప్పటికీ పలువురు అధికారులు ఇంకా వైసీపీ సేవలోనే తరిస్తున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై ఇప్పటికీ గత సీఎం చిత్రాలు, అప్పటి ప్రభుత్వం అమలు చేసిన పథకాల పేర్లు కొనసాగుతూనే వున్నాయి. ఇందుకు రోలుగుంట మండలం కొమరవోలులోని రైతు సేవా కేంద్రం ఒక ఉదాహరణ. గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను (ఆర్‌బీకే) ఏర్పాటు చేసి, వాటిపై నాటి సీఎం జగన్ ఫొటోతోపాటు నవరత్నాల పేరుతో ఆయా పథకాల పేర్లు రాశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ కార్యాలయాల్లో జగన్ ఫొటోలు, భవనాలపై ఉన్న పేర్లు ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆక్రమణ చెర!

**తూతూమంత్రంగా చర్యలు** చెరువులు, ఏరులు భారీగా ఆక్రమణలకు గురైనా అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెరువులు ఆక్రమణలకు గురైనట్లు ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినా ఆక్రమణదారులకు, పంచాయతీ వారికి నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అరకొర పూడిత తీతతో సమస్య మళ్లీ మొదలు..**

ఆక్రమణలకు గురైన చెరువుల చెర విడిపించేందుకు ఒక శాఖపై, మరొక శాఖ అధికారులు వంతులు వేసుకుని నిర్లక్ష్యం చేయడం వల్ల అక్రమార్కులకు మరింత ఊతమిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అరకొర పనులతో చెరువులకు మేలు జరగడంలేదని, కనీసం ఒక అడుగు మేర కూడా పూడిక తీయట్లేదని కానుమోలు గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. పూడికతీసిన మట్టిని చెరువు కట్టపై పోసి వదిలివేయడంతో వర్షాకాలంలో మట్టి కరిగి చెరువులోకి కారిపోయి ఎప్పటిలా మెరక తేలిపోతుందంటున్నారు.

**డ్రాట్ ఏరియా నుంచి మళ్లీ నిషేధం దిశగా..**

కొత్తపల్లి, బిళ్లనపల్లి, మడిచర్ల, శోభనాపురం, తదితర మెట్ట ప్రాంత గ్రామాల్లో గతంలో భూగరజేలాలు అందుబాటులో లేని కారణంగా డ్రాట్ ఏరియా(బోర్లు వేయడంపై నిషేధం)గా పరిగణించారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో నిర్మించిన చెక్‌డ్యాంలు, పంట కుంటలువల్ల భారీ వర్షాలకు నీటితో నిండి భూగర్ జలాలు అందుబాటులోకి వచ్చాయి. దీనితో రెండు సంవత్సరాల క్రితం నిషేధం ఎత్తివేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకుని, చెరువులు, ఏరుల్లోని ఆక్రమణలు తొలగించకపోతే నీటి నిలువ సామర్థ్యం తగ్గి భూగర్జలాలు మళ్లీ అడుగంటే ప్రమాదం పొంచి ఉంది. ఇదే జరిగితే మళ్లీ బోర్లపై నిషేధం విధిస్తూ డ్రాట్ ఏరియాలోకి వెళ్లే ప్రమాదముంది.

**శాఖల సమన్వయంతో ఆక్రమణలను కట్టడి చేయాలి**

రెవెన్యూ, జలవనరులశాఖలతో పాటు పంచాయతీ విభాగం కూడా సమన్వయం చేసుకుంటూ ఆక్రమణలు తొలగించడంతో పాటు పూడికతీత పనులను మూడు అడుగుల మేర తీయాలని రైతులు కోరుతున్నారు. దీని వల్ల భూగరజేలాలు అందుబాటులోకి రావడంతో పాటు కాలువ కింద ప్రాంతాల్లో ముంపు ప్రమాదం నుంచి వేలాది ఎకరాలను రక్షించవచ్చు.

**సరిహద్దులు ఏర్పాటు చేస్తే మేలు** శాఖల సమన్వయంతోఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించి పూడికతీసి మట్టిని తరలించడంతో పాటు సరిహద్దులను ఏర్పాటు చేస్తే పూర్తి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు ఉపకరిస్తుందని బిళ్లనపల్లి రైతులు గోపి, వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రైతు షేక్ బాషా చెబుతున్నారు. ప్రతి రెండు లేదా మూడు నెలలకు అధికారులు, చెరువు సంఘాల నాయకులు, ఆయుకట్టు రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం వల్ల చెరువులు, ఏరుల ఆక్రమణను కట్టడి చేస్తూ రక్షణ చర్యలపై చర్చించవచ్చునని పేర్కొన్నారు.

# విషం చిమ్ముదాం

వాహనాల్లోనే 'పికప్ అండ్ డ్రాప్' ఉంటుంది. ఫోన్లు తెచ్చుకుంటే ట్రాక్ చేస్తారని... సొంత వాహనాల్లో వస్తే ఎవరైనా గుర్తిస్తారనే ఈ జాగ్రత్తలు. ఈ భేటీ అజెండా ఒక్కటే! కూటమి సర్కారు విశ్వసనీయతను దెబ్బతీయడం ఎలా? అనే అంశంపైనే చర్చ! ముఖ్యమంత్రి చంద్రబాబును అంత సులువుగా వేలెత్తి చూపలేరు! ఆ అవకాశమూ ఆయన ఇవ్వరు. దీంతో... చంద్రబాబు తనయుడు, మంత్రి లోకేశ్‌ను మరో ప్రధాన టార్గెట్‌గా చేసుకున్నారు. లోకేశ్ చూసే శాఖలు, అందులోని అంశాలను ప్రధానంగా ఎత్తిచూపాలన్నది వారి లక్ష్యం. లోపాలుంటే బయటపెట్టవచ్చు. వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం కూడా సిద్ధమే. కానీ.. ఈ ముఠా ఉద్దేశం అదికాదు. అసత్యాలు, తప్పుడు గణాంకాలతో వండివార్చిన డేటా ఆధారం గా ఆరోపణలు, విమర్శలు చేయించడం, లేని అక్రమాలు జరుగుతున్నట్లుగా జగన్ సొంత మీడియా, వారి కూలి మీడియాలో ప్రచారం చేయించడం, ఆ తర్వాత వాటిని వైసీపీ సోషల్ మీడియాలో మరింత పబ్లిసిటీ కల్పించడం ఈ బృందం కార్యాచరణ!

**కడప జిల్లాకే**

**అప్పుడూ ఇదే వ్యూహం...** 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణం... అప్పట్లో వైసీపీ చేసిన విష ప్రచారమే! ఎన్నికలకు ఏడాదిన్నర ముందు నుంచే... అంటే, 2017జూన్ నుంచే అఖిల భారత సర్వీసు అధికారులు, దిగువ, మధ్యశ్రేణి అధికారుల్లో 'జగన్ టీమ్'లు ఏర్పడి పనిచేశాయి. వైసీపీ నేతలు ఒక తప్పుడు రాజకీయ ఆరోపణ చేయడం... అది నిజమని నమ్మించేందుకు తటస్థ ముసుగులోని వ్యక్తులు పదేపదే అదే అబద్ధం చెప్పడం... ఉద్యోగులు, సామాన్య ప్రజలను తప్పుదారి పట్టించడం! ఇలా ఒక పద్ధతి ప్రకారం విష ప్రచారం సాగించి... 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇప్పుడు... ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా తిరగకముందే అదే కసరత్తు మొదలుపెట్టారు. పాత వ్యూహాలనే ఆధునీకరించి అమలు చేయాలని భావిస్తున్నారు. కేవలం ఐఏఎసలనే నమ్ముకుంటే పనికాదని భావించి... మధ్య, దిగువ శ్రేణిలో కొందరు అధికారులను తమవైపు తిప్పుకోవడంపై ద ృష్టిపెట్టినట్లు తెలిసింది.

**ఒక్కొక్కరిపై ఇలా వల...** ప్రభుత్వంలో ఉన్న జగన్ అనుకూల అధికారుల ద్వారా కీలక సమాచారాన్ని తెప్పించుకుని... దాన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదారి పట్టించడం ఈ ముఠా వ్యూహం. దీనికోసం ప్రభుత్వంలో ఓ మధ్యశ్రేణి అధికారిని తమ బుట్టలో వేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీ తరఫున అసెంబ్లీ సీటు ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆ అధికారి రెచ్చిపోయి, మరికొందరిని తనలాగే మార్చే పనిలో పడ్డారు. ప్రభుత్వ పరిధిలో, ప్రత్యేకించి అమరావతి రాజధాని పరిధిలోని ప్రాజెక్టులు, ఇతర పనుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు జగన్ ముఠాకు చేరవేస్తున్నాడు. దాని ఆధారంగానే వైసీపీ, జగన్ అనుకూల సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో కూడిన కంటెంట్‌ను వండుతున్నారు. జగన్ రోత పత్రికలోనూ అవే తప్పుడు కథనాలను అచ్చేస్తున్నారు. తాజాగా అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ సభ విజయవంతంపై కూడా అబద్ధాలు, అసత్యాలతో కూడిన దాడిని కొనసాగించారు. జూన్ 12కు కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి ఏడాది అవుతుంది. ఈ సందర్భంగా తమ దాడిని మరింత ముమ్మరం చేసేందుకు 'ముఠా' రంగం సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# బతుకు తెరువుకు దేశ రాజధానికి పయనం.

**మంత్రాలయం మే04 పల్లె వెలుగు (ప్రతినిధి)** బతుకుదెరువు కోసం దేశ రాజధాని వెళ్లిన వ్యక్తి రూ 5,000 జీతంతో కొనసాగి సంవత్సరానికి రూ. 8 కోట్ల టర్నోవర్ తో వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. మరో మూడేళ్లలో రు1,000 కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మనసుంటే మార్గం ఉంటుంది అని నానుడి. సాధించాలనే సంకల్పం ఉండాలే గానీ, లక్ష్యాన్ని ఎలాగైనా చేరుకోవచ్చు. గొప్ప వ్యక్తులు, వ్యాపారవేత్తలందరికీ ఈసూక్తి వర్తిస్తుంది. జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ చివరకు సక్సెస్ సాధిస్తారు. ఈయన కూడా ఆ కోవకే చెందుతారు. ఒకప్పుడు రూ. 5 వేల జీతం కోసం పిజా హట్ లో సర్వెంట్ గా, క్లీనర్ గా పని చేసిన వ్యక్తి, ఇప్పుడు ఏటా రూ. 8 కోట్ల టర్నోవర్ తో వ్యాపార సమ్రాజ్యాన్ని నడుపుతున్నారు. దేశవ్యాప్తంగా బిజినెస్ ను విస్తరించారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్లో కూడా సత్తా చాటాలని చూస్తున్నారు. ఈ బిజెనెస్ మేన్ పేరు షిజు పప్పెన్. రాజస్థాన్ లోని చిన్న టౌన్ లో జన్మించారు. డబ్బు సంపాదించాలని ఢిల్లీకి వెళ్లారు. ఏ పని దొరికినా చేసేవారు. పిజాహట్ లో క్లీనింగ్, సర్వెంట్ గా చేరారు. 1997 లో తల్లిదండ్రులు మరణించడంతో బతుకుదెరువు కోసం దేశ రాజధానికి వెళ్లారు. కష్టాన్నే నమ్ముకుని అంచెలంచెలుగా ఎదిగి ఇప్పుడు ఏటా రూ. 8 కోట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తూ కోటీశ్వరుడయ్యారు. షిజు పప్పెన్ పిజా హట్లో పని చేసేటప్పుడు నెలకు రూ. 5,000 నుంచి రూ. 6,000 సంపాదించేవారు. అంత తక్కువ మొత్తంతోనే ఇంటి అద్దె, కరెంటు బిల్లు, తిండి ఖర్చులు వెళ్లదీసుకునేవారు. జీతం తక్కువే అయినప్పటికీ ఆయన ఫాస్ట్ ఫుడ్ ఇండస్ట్రీలోనే 20 ఏళ్ల పాటు కొనసాగారు. ఈ అనుభవంతో సౌతర్న్ ఫ్రైడ్ చికెన్ కంపెనీ సీఈఓ అయ్యారు. అయితే ఆయన భారీ సక్సెస్ సాధించింది మాత్రం సొంత వ్యాపారం ప్రారంభించిన తర్వాతే. పిజా హట్ లో పని చేసే సమయంలోనే భారత్ లో స్ట్రీట్ ఫుడ్ మార్కెట్ భవిష్యత్తులో ఏస్థాయికి చేరుకుంటుందో షిజు పప్పెన్ అంచనా వేసేవారు. అందుకే కేవలం రూ. 5 లక్షల పెట్టుబడితో 2020లో ది చట్ పటా అఫైర్ను ప్రారంభించారు. మొదట్లో మొబైల్ కార్ట్ లో కొన్ని ఫుడ్ ఐటెమ్స్ తో వ్యాపారం నిర్వహించారు. ఇప్పుడు ఈ వ్యాపారాన్ని దేశమంతా విస్తరించారు. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ ప్రస్తుతం 50 ఔట్ లెట్స్ ను కలిగి ఉంది. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, గురుగ్రామ్ సహా ప్రధాన పట్టణాల్లో ది చట్ పట్ అఫైర్ ఔట్ లెట్స్ ఉన్నాయి. మొదట రెండు ఔట్ లెట్లలో నెలకు రూ. 2 లక్షలు సంపాదిచేవారు పప్పెన్. కానీ ఇప్పుడు 50 ఔట్ లెట్ల ద్వారా సంవత్సరానికి రూ. 8 కోట్ల రెవెన్యూ పొందుతున్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా పలు శుభకార్యాల్లో పాల్గొన్న వైకాపా సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప



**అమరాపురం / మడకశిర పల్లె వెలుగు మే 04:** నియోజకవర్గ వ్యాప్తంగా గుడిబండ మండలం రాళ్ళపల్లి గ్రామంలో జరిగిన వైఎస్ఆర్సిపి నాయకుడు పాతయ్య కుమార్తె వివాహ కార్యక్రమం అనంతరం అమరాపురంలో స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నందు జరిగిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు దొడ్డయ్య కుమారుడి వివాహ కార్యక్రమము అనంతరం గుడిబండ మండలంలో ఎస్ రాయపురం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ మరియు అమరాపురం స్థానిక సర్పంచ్ వాగేష్ మండల కన్వీనర్ త్రిలోక్, నాగన్న, లక్ష్మీ నరసప్ప, చిత్తయ్య, అలాగే సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## వైభవంగా శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం

**-ఆకట్టుకున్న వీరగాసే న ృత్య ప్రదర్శన**





**అమరాపురం పల్లె వెలుగు మే 04:** మండల కేంద్రంలోని అమరాపురంలో పురాతన కాలం నాటి వెలసిన వీరసేవ లింగాయతుల ఆరాధ్య దేవుడు శ్రీ పసవేశ్వర స్వామి రథోత్సవాన్ని భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్వామి వారి ఆలయంలో స్వామివారికి ఆదివారం సాయంత్రం భక్తులు తెచ్చిన పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంలో కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు జరిపించి ఆలయం ప్రాంగణం నుండి పురవీధుల గుండా భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా కరా?టక రాష్ట్రం తుమకూరు నుండి వచ్చిన వీరగాసే వారి న ృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆ కొట్టుకుంది. ఈ ప్రదర్శనలో మహిళలు న ృత్యం చేశారు. ఈ కార్యక్రమానికి కరా?టక రాష్ట్రం నుండే కాకుండా అమరాపురం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించడం జరిగింది.

## ఏపీలో అకాల వర్ష బీభత్సం... ఇద్దరు మ ృతి

ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం అకాల వర్షాలు బీభత్సం స ృష్టించాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ ప్రక ృతి వైపరీత్యం కారణంగా బాపట్ల జిల్లాలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## టరోఖియా బి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే బుడ్డా...



**పల్లె వెలుగు వెలుగోడు:** పట్టణంలో ప్రతి సంవత్సరం కుల మతాలకు అతీతంగా అత్యంత వైభవంగా జరుగుతున్న రోఖియా బీ ఉరుసు మహెూత్సవాన్ని పురస్కరించు కుని ఆదివారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్గాను సందర్శించారు అలాగే చాదర్ సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.ఎమ్మెల్యేకు దర్గా కమిటీ వారు అత్యంత స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో హిదాయత్ అలీ ఖాన్, మోమిన్ రసూల్, డా. జాకీర్, ముర్తుజా, అమీర్ ఖాన్, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆలయ అభివ ృద్ధికి దాతలు 3లక్షలు విరాళం

**నంద్యాల వ్యవసాయ విలేఖరి, పల్లె వెలుగు మే 4 :**పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసియున్న ప్రముఖశైవక్షేత్రం అయిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివ ృద్ధికి భక్తులు 3లక్షల రూపాయలు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి యం. రామక్రిష? తెలిపారు. దేవస్థానము నందు భక్తుల సహకారముతో నిర్వహించబడుతున్న మహాప్రాకారము నిర్మాణము నిమిత్తము ముచ్చు మర్రి గ్రామానికి చెందిన కాటం రఘునాథరెడ్డి – శిల్పల కుమరుడు కె సూర్య చంద్ర రెడ్డి 1లక్ష రూపాయలు, తాటిపాడు గ్రామానికి చెందిన రాయపు రామచంద్రారెడ్డి – శ ృతిల కుమార్తె సాన్వి. 1లక్ష రూపాయిలు, పారుమంచాల గ్రామానికి చెందిన మందడి సుబ్బారెడ్డి – సూర్యకళావతమ్మ ల కుమారుడు నరేంద్రనాథ్ రెడ్డి 1లక్ష రూపాయలు కాంట్రాక్టర్ కు చెల్లించుటకు విరాళంగా ఆలయ అర్చక అధికార సిబ్బందికి అందజేసినట్లు ఈవో రామక ృష? తెలుపారు ఈ కార్యక్రమములో ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, గ్రామ పెద్దలు, మిలిటరీ సుబ్బారెడ్డి, దాతల కుటంభసభ్యలు పాల్గొన్నారు

## కుంభకోణాల కోసం రైతులను ఉపయోగించుకున్నారు: జగన్ పై మంత్రి నాదెండ్ల ఫైర్

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వేలాది మంది కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడితే, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం కన్నెత్తి కూడా చూడలేదని, రైతాంగ సంక్షోభాన్ని పూర్తిగా విస్మరించారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ పాలనలో రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు అనుభవించిన క్షోభ వర?నాతీతమని అన్నారు. పైగా, గత

## 10 నిమిషాలు 3 ప్రమాదాలు

వేకువజామున అతివేగం... పదంటే పది నిమిషాల్లో మూడు ఘోర ప్రమాదాలకు కారణమైంది. 200 మీటర్ల దూరంలో.. ఒకటి దాని తర్వాత ఒకటి.. వరుసగా మూడు ప్రమాదాలు సంభవించడంతో కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారి రక్తసిక్తమైంది. ప్రకాశం జిల్లా ఒంగోలు వద్ద కొప్పోలు ఫ్లై ఓవర్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటల నుంచి 4:40 గంటల వ్యవధిలో జరిగిన మూడు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం పాలవగా.. ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. తొలుత.. కోడిగుడ్ల లోడుతో విజయవాడ వైపు నుంచి నెల్లూరు వైపు వేగంగా వెళ్తున్న లారీ కొప్పోలు ఫ్లైఓవర్ దాటిన తర్వాత.. అక్కడ పంక్చర్ పడి రోడ్డుపై ఆగి ఉన్న మరోలారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదం ఉదయం 4:30 గంటలకు జరిగింది. మరో ఐదు నిమిషాలకు దానివెనుకే వరికోత మిషన్‌తో వేగంగా దూసుకొచ్చిన మరో లారీ ఢీకొట్టడంతో కోడిగుడ్ల లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కోడిగుడ్ల లారీలో ఉన్న నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం గుడిపల్లిపాడుకు చెందిన రావినూతల బాబు (42), రావినూతల నాగేంద్ర (18), నెల్లూరు టౌన్‌లోని వెంగళరావునగర్‌కు చెందిన డ్రైవర్ షేక్ రహీం అలియాస్ రమణయ్య (60) అక్కడికక్కడే మ ృతి చెందారు. వరికోత మిషన్‌తో వెళ్తున్న వాహనంలో ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదాలతో రోడ్డుపై ట్రాఫిక్ ఆగిపోయింది. దీంతో వాహనాలు ఒకదాని వెనుక ఒకటి నిలిచిపోయాయి. ఇలా ప్రమాద స్థలానికి 200 మీటర్ల దూరంలో ఓ లారీ.. దాని వెనుక కారు కూడా ఆగాయి. 4:40 గంటల సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో లారీ.. ఆగిఉన్న కారుని బలంగా ఢీకొట్టింది. దీంతో రెండు లారీల మధ్యలో చిక్కుకున్న కారు నుజ్జునుజ్జయ్యింది. అందులో ఉన్న గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరుకు చెందిన తిరుమలశెట్టి పావని (42), ఆమె కుమారుడు చంద్రకౌషిక్ (16) తీవ్రగాయాలతో ఆస్పత్రిలో కన్నుమూశారు. పావని భర్త వెంకటేశ్వర్లు, ఆమె బంధువులైన బూసి వినయ్‌దేవ్, లావణ్య (దంపతులు)తోపాటు వారి కుమారుడు లోక్షిత్‌కు గాయాలయ్యాయి. వినయ్‌దేవ్, లావణ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. లోక్షిత్ పుట్టెంట్రుకలు తీయించేందుకు తిరుమల వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. కాగా, ఈ ప్రమాదానికి ముందు ఐషర్ వాహనం ఆగి ఉన్న కారును, మలుపు తిరుగుతున్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

**పదిలో 570 మార్కులు.. జీవితంలో నిండిన నూరేళ్లు** గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరుకు చెందిన తిరుమలశెట్టి చంద్రకౌషిక్ (16) ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 570 మార్కులు సాధించాడు. మరో నెలరోజుల్లో కాలేజీ జీవితంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాడు. ఇంతలోనే రోడ్డు ప్రమాదం రూపంలో అతన్ని మ ృత్యువు కబళించింది. ఈ ప్రమాదంలో చంద్రకౌషిక్ తల్లి తిరుమలశెట్టి పావని కూడా కన్నుమూయడం మరింత విషాదకరం. వారి బంధువులైన వినయ్‌దేవ్, లావణ్య దంపతుల రెండేళ్ల కుమారుడు లోక్షిత్ చంద్రదేవ్‌కు తిరుపతి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో పుట్టెంట్రుకలు తీయించేందుకు శనివారం రాత్రి వారు కారులో బయల్దేరారు. వారి బంధువులైన తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, పావని దంపతుల ఒక్కగానొక్క కుమారుడు చంద్రకౌషిక్ కూడా తిరుపతి వెళ్దామని కోరడంతో అదే కారులో బయల్దేరారు. ఆదివారం తెల్లవారుజామున ఒంగోలు వద్ద రోడ్డు ప్రమాదంలో పావని, చంద్రకౌషిక్ మ ృతి చెందారు.

## సరసాల సార్ సస్పెండ్!

ఏపీటీడీసీ డివిజనల్ కార్యాలయంలోని కీలక విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగి ఒకరు రోజూ రాత్రిపూట తన ద్విచక్రవాహనంపై ఓ మహిళను వెంటబెట్టుకుని కార్యాలయానికి వచ్చి కామకలాపాలు సాగిస్తున్నారు. దీనిపై 'సరసాల సార్!' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై ఏపీటీడీసీ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. కార్యాలయంలో రాసలీలలు సాగిస్తున్నది పర్యాటకాభివ ృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) విజయవాడ డివిజనల్ కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న గంగి వెంకటేశ్వర్లుగా గుర్తించారు. విచారణను త్వరగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. విజయవాడ డివిజన్ అధికారులు శరవేగంగా విచారణను పూర్తి చేసి ఆదివారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) పద్మావతికి నివేదికను అందించారు. ఏపీటీడీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈడీ పద్మావతి కూడా ఆగమేఘాల మీద సస్పెండ్ చేయాల్సిందిగా విజయవాడ డివిజన్ అధికారులకు నిర్దేశించారు. విజయవాడ డివిజన్ అధికారులు సస్పెన్షన్ ఆర్డర్‌ను సిద్ధం చేశారు. ఈ ఆర్డర్‌ను సోమవారం అకౌంటెంట్ వెంకటేశ్వర్లుకు అందించనున్నారు. అతని వాట్సాప్‌కు కూడా సస్పెన్షన్ ఆర్డర్‌ను పంపించనున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆస్తిని ప్రైవేటు అవసరాల కోసం దుర్వినియోగం చేయటంపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తున్నట్టు ఆర్డర్‌లో పేర్కొన్నట్టు సమాచారం. విజయవాడ హెడ్ క్వార్టర్ పరిధి దాటి ఎక్కడికీ వెళ్లకూడదని కూడా వెంకటేశ్వర్లును ఏపీటీడీసీ ఉన్నతాధికారులు ఆదేశించారు.

**నాడు వీడియోలు తీసి బయటపెట్టినా మారని తీరు!** అకౌంటెంట్ వెంకటేశ్వర్లు చాలా కాలంగా ఒక మహిళతో ఏపీటీడీసీ ఆఫీసుల్లో రాసలీలలు సాగిస్తున్నాడని విచారణలో అధికారులు గుర్తించారు. గతంలో హరిత బెర్మ్‌పార్క్‌లోని స్టాఫ్ రూమ్‌లో సాగించిన రాసలీలలు, విజయవాడ డివిజన్ ప్రధాన కార్యాలయంలో సాగించిన రాసలీలల్లో వెంకటేశ్వర్లు ప్రత్యక్షంగా పాల్గొన్నారని సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా నిర్ధారించారు. హరిత బెర్మ్‌పార్క్‌లోని స్టాఫ్ రూమ్‌లో అత్యంత జుగుప్సాకరంగా ఉన్న ద ృశ్యాలు బయటపడినట్టు సమాచారం. హరిత బెర్మ్‌పార్క్‌లో సాగించిన రాసలీలల వీడియోలు దారుణంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. డివిజనల్ ఆఫీసుకు కూడా తరచూ బైక్‌పై మహిళను ఎక్కించుకుని వస్తుండటం, కార్యాలయంలోకి ఆ మహిళను తీసుకు వెళ్లి తలుపులు వేసుకోవటం, అర్ధగంట తర్వాత ఇద్దరూ కలిసి బయటకు వచ్చి వాహనం మీద తిరిగి వెళ్లిపోతున్న ద ృశ్యాల్లోనూ వెంకటేశ్వర్లు ఉన్నట్టుగా గుర్తించారు. వెంక టేశ్వర్లుతో ఉన్న మహిళ ఎవరు అన్న దానిపై కూడా ఏపీటీడీసీ అధికారులు విచారణ జరిపారు.

# అక్బర్ ఒకప్పుడు మహారాణ ప్రతాప్ మీద యుద్ధం చేశాడు.

మంత్రాలయం మే04 పల్లె వెలుగు (ప్రతినిధి) మహారాణా ప్రతాప్ తప్పించుకుని రహస్యంగా ఒకకొండ ప్రాంతంలో ఉండేవాడు. అక్కడి భిల్లులు ఒకప్పుడు రాణాప్రతాప్‌కు ప్రతిరోజు వంతులవారీగా ఆహారం తెచ్చేవారు. ఈక్రమంలోనే ఒకరోజు దుద్దా అనే 12 ఏళ్ల ఒక భిల్లుడి వంతు వచ్చింది. కానీ ఆ ఇంట్లో తిండిగింజ కూడా లేదు. దుద్ద తల్లి పొరుగింటి నుంచి పిండి తెచ్చి, రోటీలు చేసి, దూద్దాకి ఇచ్చి, ఈమూట తీసుకుని మహారాజుకి ఇవ్వమని చెప్పింది.దుద్దుడు సంతోషంగా మూట ఎత్తుకుని కొండపైకి పరుగెత్తడం ప్రారంభించాడు. ముట్టడి చేస్తున్న అక్బర్ సైనికులకు దుద్దాను చూసి అనుమానం వచ్చింది. వాళ్ళలో ఒకతను పిలిచి ఏయ్! ఇంత వేగంగా ఎక్కడికి నడుస్తున్నావు? అని అడిగాడు. అతనికి జవాబు ఇవ్వకుండా దుద్దా స్పీడ్ పెంచాడు. మొఘల్ సైనికుడు అతనిని పట్టుకోవడానికి అతని వెంట పరుగెత్తడం ప్రారంభించాడు, కాని సైనికుడు ఆచురుకైన అబ్బాయిని వెంబడించ లేకపోయాడు.పరుగెత్తు తుండగా బండరాయికి తగిలి కింద పడ్డాడు, కోపంతో కత్తిని విసిరాడు. బాలుడి మణికట్టు కత్తితో తెగిపోయింది. రక్తం కారడం ప్రారంభించింది, కానీ ఆకుర్రాడి ధైర్యం చూడండి, అతను తన మరో చేత్తో పడిపోయిన రోటీ కట్టను ఎత్తుకుని వేగంగా పరుగెత్తడం ప్రారంభించాడు. అతనికి ఒకే ఒక లక్ష్యం ఉంది, అతను ఎలాగైనా రానాకు రోటీలను అందించాలి. చాలా రక్తం కారింది, ఇప్పుడు దుద్దా కళ్ళ ముందు చీకటి కనిపించడం ప్రారంభించింది. రానా, అతని కుటుంబం ఉన్న గుహ వద్దకు చేరుకోగానే, దుద్ద స్పృహతప్పి పడిపోయాడు. అతను మరోసారి బలం పుంజుకుని, రాణాజీ! అని అరిచాడు. స్వరం విని మహారాణా బయటకు వచ్చాడు. తెగిపడిన మణికట్టుతో, ఒక చేతిలో రొట్టె కట్టతో రక్తంతో నిండిన 12 ఏళ్ల బాలుడు కనిపించాడు. రానా అతని తలను ఒడిలోకి తీసుకుని నీళ్ళు చల్లాడు.. రాణాజీ! అమ్మ రోటీలు పంపింది అని క్షీణమైన మాటలతో ఇంత మాత్రమే చెప్పగలిగాడు దుద్దా. ద ృఢ సంకల్పం, శరీరం ఉన్న రానా కళ్లలో దుఃఖం వెల్లివిరిసింది. అతను అడిగాడు, అబ్బాయి ఇంత పెద్ద సమస్యలో పడవలసిన అవసరం ఎందుకు వచ్చింది? వీరదుద్దా అన్నాడు, మీరు, మీ



కుటుంబం మొత్తం ఇబ్బందుల్లో ఉన్నారు. మీరు కోరుకుంటే, అక్బర్‌తో రాజీపడి శాంతియుతంగా జీవించ వచ్చని అమ్మ చెప్పింది. కానీ దేశాన్ని రక్షించడానికి మీరు ఇంత పెద్ద త్యాగం చేశారు. దానితో పోల్చితే నాత్యాగం ఏమీలేదు.ఇలా చెప్పి, దుద్దుడు చనిపోయాడు. రాణాజీ కళ్లలో నీళ్లు తిరిగాయి. ఇలా అన్నాడు నీదేశభక్తి ధన్యమైంది, చిరంజీవిగా మిగిలిపోతావు నాబిడ్డా. నువ్వు చిరంజీవిగా ఉంటావు. అన్నాడు రాణా. ఆరావళి శిలలపై ఈశౌర్యకథ ఇప్పటికీ దేశభక్తికి ఉదాహరణగా ప్రచారంలో ఉంది.

# తన ఆత్మకథని ఒక చరిత్రాత్మక నవలగా చెప్పగల ఆత్మవిశ్వాసం ఎవరికుంది? ఒక్క శ్రీశ్రీకి తప్ప.



మంత్రాలయం మే04 పల్లె వెలుగు (ప్రతినిధి) శ్రీశ్రీ ఎందుకు అలా అన్నాడు? తను జీవించిన కాలంలోని ఒడిదుడుకుల్ని, ఉత్థాన పతనాల్ని, మంచి చెడుల్ని, నైతికానైతికతల్ని అన్నింటినీ తన జీవితంలో ప్రతిబింబించాడు కనుక. అదే తన ఆత్మకథ అనంతంలో ప్రతిఫలించాడు. దాన్ని ఆత్మ చరిత్రాత్మ చరిత్రాత్మక నవల అన్నాడు. అది చదివాక నాకు కలిగిన అభిప్రాయం ఏమిటంటే శ్రీశ్రీ అన్ని విమర్శలకూ అర్హుడు. అన్ని ప్రశంసలకూ పాత్రుడు. శ్రీశ్రీ మీద తీర్పులివ్వగలిగిన వారందరూ ఇవ్వొచ్చు. వారు చెప్పేది కరెక్టే కావొచ్చు. కానీ తన మీద తీర్పులిచ్చే అవకాశం కల్పించింది కూడా శ్రీశ్రీనే. అది ఎవరో ఆయన జీవితాన్ని దగ్గర నుండి చూసి చెప్పింది కాదు. లేదా ఆయన మీద అపరాథ పరిశోధన నిర్వహించి కనుక్కోలేదు. అనంతంలో ఆయనేమి చెప్పాడు? ఏమీ చెప్పలేదు నిజానికి. తన జీవితమనే అద్దంలో ఆనాటి సమాజాన్ని చూపించాడు. ముఖ్యంగా ఆయన అనుభవించిన దారుణ దరిద్రం చూపాడు. తన బలహీనతలు చూపాడు. తన పతనం చూపాడు. అప్పటి మానవసంబంధాలు చూపాడు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలోని దందహ్యమాన జీవితం చూపాడు. తన జీవితంలోని, అప్పటి సమాజంలోని రోత గురించి చెప్పాడు. మనుగడ బీభత్సం గురించి రాశాడు. వైరుధ్యపూరిత సమాజం విశ్వసించే సమస్త విలువల్ని ధ్వంసం చేస్తూ బతికాడు. ధిక్కారంతో, అనియంత్రిత జీవితంతో ఆయనో పెర్వర్ట్ గా కనబడతాడు. కానీ ధిక్కారంలో సామాజిక విశ్లేషణ చేస్తాడు. తనలోని పాండిత్యానికి ద ృక్పధం జోడించకపోయి వుంటే ఆయనో మహాకవి అయుండేవాడు కాదు. కానీ అప్పటికి భారతదేశంలో కమ్యూనిస్టు సిద్ధాంతాలు వేళ్ళూనుకోలేదు. ఆయనలోని సహజసిద్ధ తిరుగుబాటు దారుడే ఆయనకో ద ృక్పధం ఇచ్చాడు. సైద్ధాంతిక పరిచయంలేని హేతుబద్ధ ద ృక్పథం ఆయనది. చరిత్ర గురించి అవగాహన వుండాలే తప్ప నైతిక తీర్పులనవసరం. అనంతంలో ఆయన తనని తాను సంపూర?ంగా ఆవిష్కరించు కున్నాడు.ఆయన్ని విలువల భావోద్వేగాలతో చూడటం కన్నా ఆబ్జెక్టివ్ గా చూడాలి. అనంతంలో శ్రీశ్రీ రామాపురం బోర్డు రామాపురానికి దారి చూపిస్తుందే కానీ రామాపురం పోదు" అంటాడు తన పరిమితుల్ని వివరిస్తూ. కానీ కవిగా ఒక సమాజాన్ని కొన్ని తరాల పాటు ప్రభావితం చేయగల అపరిమిత బలాఢ్యుడు ఆయన! ఇవాళ ఆయన పుట్టిన రోజు. నివాళి!

# ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలి.

## -తల్లిదండ్రులు సలహా ఇస్తున్నారు.

మంత్రాలయం మే04 పల్లె వెలుగు (ప్రతినిధి) ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్ల తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు. అయితే చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం అలవాటు చేసుకుంటే. ఈసాధారణ అలవాటు మీ జీవితంలో చాలా పెద్ద, సానుకూల మార్పులను తీసుకురాగలదు. ఇది మాత్రమే కాదు, ఆయుర్వేదం నుండి సైన్స్ వరకు, ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరంగా పరిగణిస్తారు. నిద్రలేవగానే ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీశరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది.? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి.. ఉదయాన్నే గోరు వెచ్చని నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:- జీర?వ్యవస్థ బలంగా ఉంటుంది: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ జీర?వ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కడుపులో పేరుకుపోయిన గ్యాస్, అజీర?ం, ఆమ్లత్వం వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. మీరు ఉదయం గోరువెచ్చని నీరు త్రాగినప్పుడు, అది మీ పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలు సులభంగా జరుగుతాయి. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది. డీటాక్సిఫికేషన్: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల శరీరం డీటాక్సిఫికేషన్ పొందుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగితే, శరీరం లోపలి నుండి శుభ్రపడి, చర్మం కాంతివంతంగా మారుతుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియలో మరింత సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది: మీరు బరువు తగ్గాలనుకుంటే, గోరువెచ్చని నీరు మీకు సహాయపడుతుంది. ఇది శరీరం జీవక్రియ రేటును పెంచుతుంది. దీని కారణంగా కేలరీలు వేగంగాకరుగుతాయి. సమాచారం ప్రకారం, ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.

రక్త ప్రసరణ: ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగు పడుతుంది. వేడి నీరు రక్త ధమనులను విస్తరిస్తుంది.. ఇది రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంకా రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. ప్రకాశవంతమైన చర్మం: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. శరీరం లోపలి భాగాన్ని సరిగ్గా శుభ్రం చేసినప్పుడు, దాని ప్రభావం ముఖంపై కూడా కనిపిస్తుంది. గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.

# సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం

## స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ కంప్యూటర్ లో డ్రాయింగ్ శిక్షణ.



బేతంచెర్ల మే 4 (పల్లె వెలుగు ) నంద్యాల జిల్లా బేతంచర్ల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం లో భాగంలో ఆదివారం నాడు విద్యార్థులకు కంప్యూటర్ లో డ్రాయింగ్ నేర్పించడం మరియు స్పోకెన్ ఇంగ్లీషు క్లాస్ చెప్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఇందులో గ్రంథాలయ అధికారి ఇ. మధు శేఖర్ మరియు టీచర్ క ృష? ప్రియ మరియు 32 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని బేతంచెర్ల గ్రంధాలయ శాఖ అధికారి ఇ మధుశేఖర్ తెలియజేశారు.

# భారీ వర్షాలు, ఈదురు గాలులు కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదు

**కూలిన చెట్లు యుద్ధప్రాతిపదికన తొలగించాలి, విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించాలిలి**

**ఏలూరు జిల్లాలోని అధికారులకు టెలి కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దిశా నిర్దేశం**

ఏలూరు, చీఫ్ బ్యూరో మే, 4 : పల్లె వెలుగు భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు తీసుకోవలసిన చర్యలపై వివిధశాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలీకాన్ఫరేన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందఠరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఆదివారం కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా జన జీవనం స్తంభించకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో



పనిచేయాలన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చాలా ప్రదేశాలలో చెట్లు నేలకూలాయని, విద్యుత్ స్థంబాలు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, అధికారులు యుద్ధప్రాతిపదికన వెంటనే స్పందించి జెసిబి ల సహాయంతో చెట్లు తొలగించి రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా విద్యుత్ లైన్లకు మరమ్మత్తులు చేసి, విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్దరించాలన్నారు. చెరువులు, కాల్వలకు గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. గ్రామాలూ, పట్టణాలలో శిధిలావస్థలో ఉన్న భవనాలు, కట్టడాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈదురు గాలులకు ప్రచార హోర్డింగ్ లు వంటివి కూలి పోకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం తడిసిపోకుండా ఉండేలా రైతులకు టార్పాలిన్లు అందించాలన్నారు. కూలిపోయిన చెట్ల కారణంగా ట్రాఫిక్ నకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంటనే కూలిన చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా పశు నష్టం జరిగితే వెంటనే నివేదిక అందించాలన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా జిల్లాలో మీడియా గ్రూప్ లలో వచ్చే అంశాలను పరిగణనలోనికి తీసుకుని, తక్షణమే స్పందించి ఆయా ప్రాంతాలలోని అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, పూర్తిగా పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

# ప్రత్యేక ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో మే 4 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో సోమవారం నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులు సరిదిద్దుకోవడం కోసం మరియు కొత్త ఆధార్ నమోదు 5 నుండి 8వ తేదీ వరకు, అలాగే 12 నుండి 15 వ తేదీ వరకు 12 సచివాలయాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దొడ్డాపురం వీధి-01, ఐ.ఎస్ మహల్ రోడ్-02, జర్నలిస్ట్‌కాలనీ-01, కెనడీ నగర్-01, మధురానగర్-1,2, పోస్టల్ కాలనీ-04, ప్రకాశంరోడ్-02, రాజీవ్ నగర్ జీవకోన-06, శంకర్ కాలనీ -01, రేణిగుంట రోడ్-1, రాజీవ్ నగర్ జీవకోన-03, చెన్నారెడ్డి కాలనీ -03 నందు ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి చీఫ్ బ్యూరో మే 4 పల్లె వెలుగు వేసవికాలం ఎండల ద ృష్ట్యా ఈ మే 5 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 5వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు. **గమనిక:** అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



# గంగను దివి నుండి భువికి దించిన భగీరథుడు మహా తపస్వి

## డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు



భీమవరం: చీఫ్ బ్యూరో మే 4, పల్లె వెలుగు భగీరధుని సూర్తితో జీవితంలో అనుకున్నది సాధించవచ్చని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం కలెక్టరేట్లోని వశిష్ట సమావేశపు మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ తపస్సుతో గంగను దివి నుంచి భువికి దించిన భగీరథుడు మహా తపస్వీ అన్నారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచారని, ఆయనను సూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. భగీరథుడు మహా జ్ఞాని అని, దీక్షకు, సహనానికి ప్రతిరూపం అని అన్నారు. ఎంత కష్టం అయినను లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారిని భగీరథ మహర్షితో పోలుస్తారని పేర్కొన్నారు. నేటి యువత లక్ష్యసాధనకు భగీరథ మహర్షినీ ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో



అసిస్టెంట్ బి.సి సంక్షేమ శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ వసతి గ ృహం అధికారి సిహెచ్ మోహన్ రావు, కడలి శ్రీనివాస్, కె ఎస్ డి.ప్రసాద్, బి లక్ష్మీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**లక్ష్య సాధనకు మహర్షి భగీరథుడిని సూర్తిగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి**

ఏలూరు, చీఫ్ బ్యూరో మే 4 : పల్లె వెలుగు లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లా కలెక్టర్ కె . వెట్రీసెల్వి పేర్కొన్నారు. ఆదివారం ఏలూరు కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ కె. వెట్రీసెల్వి మాట్లాడుతూ నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆమహనీయుడును స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు



తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహా మహర్షి వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సహాయ బిసి వెలౌరే ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య,కలెక్టరేట్,బి సి సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి



## భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**.......భగీరథ మహర్షి పట్టుదల సూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు ఆదివారం భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, సగర, ఉప్పర సంఘ నాయకులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భగీరథ మహర్షి జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.. కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని వారిని సూర్తిగా తీసుకొని యువత లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని తెలిపారు. అదే విధంగా వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు చేపడుతున్న కార్యాచరణను పూర్తి స్థాయి ఫలాలు వారికి అందేలా నిరంతరం క ృషి చేస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని బీసీలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో తాత్కాలికంగా మూతపడిన హాస్టల్స్ ను కూడా తిరిగి ప్రారంభించబోతున్నామన్నారు. బీసీ విద్యార్థుల కొరకు డీఎస్సీ స్టడీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. విద్యార్థులు భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా క ృషి చేయాలని కలెక్టర్ సూచించారు.. సమావేశంలో



బీసీ వెలేరే అధికారి కె ప్రసూన,యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, నాయన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ,నాయన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్,సగర సంఘం అధ్యక్షులు సత్యన్నా,సగర సంఘం సొసైటీ కన్వీనర్ దూదే కొండ కుమార్,కర్నూలు జిల్లా సగర సంఘం గౌరవ ప్రెసిడెంట్ డా.గిడ్డయ్య, సగర, ఉప్పర, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు భద్రత ఏర్పాట్లు... పరీక్ష కేంద్రాలను పరిశీలించిన...

## కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా



**పల్లె వెలుగు** .......నీట్ యూజీ-2025 పరీక్ష సంధర్భంగా కర్నూలు కేంద్రంలోని రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు గవర్నమెంట్ కళాశాల ఫర్ మెన్, సిల్వర్ జూబ్లీ కళాశాల, కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ నీట్ పరీక్ష కేంద్రాలను కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ఆదివారం పరిశీలించారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని 16 పరీక్షా కేంద్రాల వద్ద నీట్ పరీక్ష కు 200 పైగా పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. పరీక్షను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా పోలీసులు పకడ్బందీ తనిఖీలు నిర్వహించి అభ్యర్దులను లోపలికి అనుమతించామన్నారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. అడిషనల్ ఎస్పీ గారితో పాటు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు ఉన్నారు.




# నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



**-గౌరవాధ్యక్షులుగా డాక్టర్ రవి కృష్ణ**

**-అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం**

**-దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తాం: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల ప్రతినిధి. మే 04 .పల్లె వెలుగు)**:నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవిక ృష?,గౌరవ సలహాదారుగా వెదుర్ల రామచంద్రరావు,అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య,ప్రధాన కార్యదర్శిగా రామలింగం, కోశాధికారిగా రామక ృష?, సలహా మండలి సభ్యులుగా డాక్టర్ మధుసూదనరావు,ఏ.వి.ఆర్. ప్రసాద్,లాలి స్వామి, షేక్షావలి రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, వెంకటరావు, ఆవుకు రంగడు, రంగస్వామి సంయుక్త కార్యదర్శులుగా ఇంతియాజ్,మధు కుమార్, వీరభరతుడు,మహిళా విభాగం కన్వీనర్ గా కళ్యాణి, ఉద్యోగస్తుల విభాగం కన్వీనర్ గా రామ కిషోర్ వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా చలపతి,శ్రీనివాసులు, దుర్గారావు,కిరణ్ కుమార్,నబిరసూల్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందరరేగా జరిగిన కార్యవర్గ సమావేశంలో దివ్యాంగుల సమస్యలపై విస్త ృతంగా చర్చించారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ మూడు వేల నుండి ఆరు వేలకు పెంచినందుకు,దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ విద్యా అవకాశాలలో స్పోర్ట్స్ కోటాలో చేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.అర్హత ఉన్న దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలాలు,ఇండ్లు కేటాయించేటప్పుడు దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,స్థానిక సంస్థలు తమ బడ్జెట్ లో విధిగా ఐదు శాతం దివ్యాంగుల సంక్షేమానికి వినియోగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలలో దివ్యాంగుల సౌకర్యం కోసం రాంపులు ఏర్పాటు చేయాలని, అంత్యోదయ కార్డులు అర్హత కలిగిన దివ్యాంగులకు మంజూరు చేయాలని, దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని, దివ్యాంగులలో అవసరమైన వారికి మూడు చక్రాల సైకిళ్లు, స్కూటర్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు ఇతర ఉపకరణాలు అందజేయాలని కోరారు.



కేంద్ర దివ్యాంగుల రక్షణ చట్టంపై పోలీసు మరియు ఇతర ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం అవగాహన కల్పించి దివ్యాంగుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల హక్కులు, రక్షణ చట్టం పై అవగాహన పెంచడానికి త్వరలోనే సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినెల అవసరమైన వారికి మందుల పంపిణీ, ప్రత్యేక ఉపకరణాలు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తా మన్నారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం కోసం నంద్యాల బాలాజీ కాంప్లెక్ లో ఉన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సమావేశాలు తరచు నిర్వహించి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో దివ్యాంగులు, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తృప్తి అనే రెండక్షరాల మాట వందేళ్ల మనిషి జీవితాన్ని నిర్దేశిస్తుంది ..

త ృప్తి ఉన్నవాడి జీవితం సుఖమయమైతే,త ృప్తి లేని వాడి జీవితం దుఃఖదాయకమవుతుంది. చాలామంది తమకెంత ఉన్నా, ఎన్ని ఉన్నా పక్కవాడికి ఉన్న వాటిని చూసి ఏడుస్తూ ఉంటాడు.

వాడికి ఎప్పటికీ త ృప్తి ఉండదు. మనం ఇందాకే చెప్పుకున్నట్టు త ృప్తి లేని వాడికి సంతోషం కూడా ఉండదు. త ృప్తి అనేది తిరిగే కార్లలోనో, కట్టుకున్న బంగ్లాలలోనో, పెట్టుకున్న నగల్లోనే ఉండదండి. త ృప్తి అనేది మన మనసులో ఉంటుంది, మన ఆలోచనలలో ఉంటుంది.కాబట్టి ఎప్పుడు కూడా మనకి ఉన్నదాన్ని చూసి త ృప్తి పడడం నేర్చుకోవాలి. పక్కనోడి దగ్గర ఉన్నదాన్ని మనం సంపాదించాలనుకోవడం తప్పులేదు, కానీ సంపాదించలేకపోతున్నామని ఏడుస్తూ కూర్చుంటే ఎప్పటికీ ఏదీ సాధించలేం. నువ్వు కోరుకున్న దానికోసం శ్రమించు,తీరేదాకా పరిశ్రమించు. కానీ తీరలేదని విశ్రమించకు.నువ్వు 99 అని అడుగులేసి ఓటమిని ఒప్పుకుంటే, ఇంకేవడో ఆ ఒక్క అడుగు కూడా వేసి విజేతగా నిలుస్తాడు. కాబట్టి నిన్ను గెలిపించేది ఆ ఒక్క అడుగే అని గుర్తుపెట్టుకో మిత్రమా.ఆ ఒక్క అడుగు వెయ్యకపోతే ఇప్పటిదాకా వేసిన ఆ 99 అడుగులకి కూడా గుర్తింపు ఉండదని తెలుసుకో నేస్తమా. ఒక క్రికెటర్ 99 %=బఅం% కి ఎన్నిసార్లు అయినా %ాఓ్% అయినా సెంచరీ %ఎశ్ఘుతీఽ% లో %ఓవతీశీ% సెంచరీలనే చూపిస్తారు.కానీ ఒక్క సెంచరీ కూడా నమోదు కాదు.ఆ ఒకటికి ఉన్న గొప్పతనం అదే అని తెలుసుకో నేస్తమా. చేసే పని త ృప్తితో చేస్తేనే ఆ ఒక్కటి సాధించగలుగుతాం. త ృప్తి లేకుండా ఎందులోనూ ఎదుగుదల ఉండదు. కాబట్టి దయచేసి మీరు చేసే పని ఏదైనా త ృప్తితో చేయండి.అందుకున్న జీతాన్ని కానీ, పారితోషికాన్ని కానీ, లాభాన్ని గాని త ృప్తిగా ఆస్వాదించండి. ఎంతో పని చేస్తున్నా ఇంతే జీతం వస్తుంది అనే అసంత ృప్తితో ఆ జీతాన్ని అందుకుంటే అది ఎటు పోతుందో కూడా మనకు తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి సంపాదించే ఆ ?10 రూపాయలనైనా త ృప్తిగా ఆస్వాదించండి, ఆనందంగా జీవించండి.

**పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)**

# ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ప్రత్యేక హెూదా వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటించాలి




## భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

**కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 4** కడప నగరంలోని రవీంద్ర నగర్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో (ఆర్ సి పిఐ) రెవల్యూషనరీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి శంకుస్థాపనకు రెండోసారి శంకుస్థాపన చేయుటకు వచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఈ సందరరేగా వారు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క ప్రజా నాయకుడు కూడా అటు ప్రత్యేక హెూదా పైన కానీ పోలవరం ప్రాజెక్టు పైన కానీ విభజన హామీలకు సంబంధించినటువంటి విశాఖ రైల్వే జోన్ మరియు కడప ఉక్కు కర్నూలు లో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని ఈ సందరరేగా వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ప్రస్తావన చేశారని కానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పనులు ఎప్పుడు చేపడతారో నిధులు ఎంత కేటాయిస్తారో చెప్పలేదన్నారు 300 కోట్ల రూపాయలు నిధులు ఆర్బీబీ బ్యాంకును విజయవాడకు తరలించుకుని పోయారని రాయలసీమ అభివ ృద్ధిని అంత రాజధానికి తరలిస్తున్నారని పూర్తిగా మాయమాటలు మాట్లాడారని వారు ఎద్దేవ చేశారు ఐదువేల ఎకరాలు రాజధాని నిర్మాణానికి సరిపోతుందని తెలియజేస్తూ రాజధాని కి 34 వేల ఎకరాలు సేకరించారని ఇది ఎవరి ప్రయోజనాల కోసం అనేది అనుమానంగా ఉందని రైతుల చేసిన త్యాగాలు వారిచ్చిన భూములు కార్పొరేట్ సంస్థలకు బడా పారిశ్రామికవేత్తలకు అధికారిక పార్టీ మంత్రులకు ప్రభుత్వ అనుకూల వ్యాపారవేత్తలకు కారు చౌకగా కట్టబెట్టేందుకు ఇంత పెద్ద ఎత్తున భూసేకరణ చేశారని వారు ఈ సందరరేగా ఆరోపించారు పాలకులు ప్రజలను రక్షించాల్సింది పోయి భక్షిస్తున్నారని వారు విమర్శించారు ప్రజలు కొనుగోలు శక్తి రోజుకు దిగజారి పోతుందని పోషకాహారం లోపాలు పెరుగుతున్నాయని వారు అన్నారు అనేక రూపాలలో వివిధ రకాల పన్నుల పేరిట ప్రజల దగ్గర ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఇది కాకుండా భవిష్యత్తులో రాజధాని నిర్మాణానికి అప్పులు వడ్డీల ఖర్చులు ప్రజలపై భారం వేసి వసూలు చేస్తున్నారు వారు తెలిపారు రాబోయే కాలంలో భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కలిసొచ్చే పార్టీలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఈ సందరరేగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొడవటికంటి నాగరాజు, నాయకులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# తిరునాళ్లను తలపించేలా అమ్మవార్లకుమొక్కులు



**దొర్నిపాడు మే 4 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో కొలువైన అంకాలమ్మ ,గణాధి చౌడేశ్వరి దేవి, గంగమ్మ, పెద్దమ్మ ,అమ్మవార్లకు ఆదివారం ప్రజలు పెద్ద సంఖ్యలో తిరుణాలను తలపించేలా పొట్టేలు మేకపోతులను సమర్పించి పూజలు చేసిఅమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు, మంచి రోజులు కావడం పిల్లలకు సెలవులు రావడంతో గ్రామాల్లో ప్రజలు అమ్మవార్లకు మొక్కుకున్న మొక్కులు నెరవేరాలని కొందరు నెరవేరిన వారు కొందరు అందరూ కలిసి మొక్కులు తీర్చుకోవడంతో గ్రామంలో తిరునాళ్ల వాతావరణాన్ని తలపిస్తుంది ఆదివారం ఒక రోజే గ్రామానికి చెందిన ఆరు మంది అమ్మవార్లకు మొక్కుబడులు తీర్చుకున్నారు పూజలఅనంతరము కార్యక్రమానికి వచ్చిన బంధువులు, చుట్టాలకు భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు

# నేడు కలెక్టరేట్లో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## ఉ.9:30 గం.ల నుండి మ.12:30 గం. వరకే పిజిఆర్ఎస్

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి. మే 04 . పల్లె వెలుగు)**:ఈ నెల 05వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 05వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టిడిపి నేతల సమన్వయ కమిటీ సమావేశం



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 4 :** కుప్పం నియోజకవర్గం, చెక్కునత్తం పంచాయతీ పరిధిలో ఆదివారం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి మణి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మణి చెక్కునత్తం పంచాయితీ టిడిపి నేతలతో గ్రామాల అభివ ృద్ధి గురించి విస్త ృతంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చెక్కునత్తం పంచాయతీ టీడీపీ నేతలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం లో సోమవారం గ్రీవెన్స్ డే రద్దు



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ) మే 4 :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కాడ పీడీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే ను మే 5వ తేదీ ( సోమవారం) రద్దు చేస్తున్నట్లు కడపిడి వికాస్ మర్మత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం నియోజకవర్గం లోని ప్రజలు మే 5వ తేదీ సోమవారం గ్రీవెన్స్ డేకు రావద్దని కడా పిడి కోరారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

## -మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల ప్రతినిధి. మే 04 . పల్లె వెలుగు )**:నంద్యాల .. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా బిసి వెలేరే కార్యాలయంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భగీరథుడు వారి పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించుటకు దివి నుండి గంగను భువికి దిగివచ్చేలా చేశారని, ఆ మహాప్రయత్నం చేసి జలంను భూమిపై తెచ్చిన ఆ మహానీ యుడిని స్మరించడం మనందరి బాధ్యత అని కొనియాడారు .. ఈ కార్యాక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.ఓబులేసు , నంద్యాల జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్ కుమార్ , సగర సంఘం నాయకులు టీవై.శివయ్య , బాల రాజు , బాలజి , చిన్నయ్య, ఇతర సంఘ నాయకులు మరియు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్షలు..




### నీట్ పరీక్షలకు 97.5% హాజరు తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..

**తాడేపల్లిగూడెం: చీఫ్ బ్యూరో మే 4, పల్లె వెలుగు** జిల్లాలో నీట్ యూజీ పరీక్షలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, 97.5% హాజరైనట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసిన రెండు నీట్ యూజీ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా ఏర్పాట్లు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రత, బందోబస్తు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. నిట్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 1,128 పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 1,108 మంది, శశి ఇంజనీరింగ్ కళాశాలలో 758 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 739 మంది పరీక్షలు హాజరయ్యారు. మొత్తం 1,886 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 1,847 పరీక్షలకు హాజరుకాగా, 39 మంది గైరు హాజరు కావడంతో మొత్తం 97.5% హాజరైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయడానికి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మరియు మెంబర్ అద్నాన్ నయీం అస్మి పర్యవేక్షించగా, ఇతర సభ్యులు డిఆర్ఓ, డిఇఓ,



ఐబి డిప్యూటీ ఎస్పీ, డి.ఐ.ఓ., పాల్గొన్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలను సజావుగా పూర్తి చేయడానికి విధులను నిర్వర్తించిన అధికారులకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, పరీక్షల కోఆర్డినేటర్ ఎన్.జయరామ్, తదితరులు ఉన్నారు.

# భగీరథ మహర్షికి నివాళులర్పించిన మంత్రి బీసీ



**బనగానపల్లె. మే 04 .పల్లె వెలుగు**):సగరుల కుల దైవం, శ్రీ భగీరథ మహర్షి జయంతిని నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర రోడ్లు, మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రెడ్డి తెలియజేశారు. బనగానపల్లె పట్టణం బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి భగీరథ మహర్షి విగ్రహానికి సగర కులస్తులతో కలిసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గంగను భువికి తెచ్చిన ఆ మహర్షిని పూజించుకోవడం మనందరి కర్తవ్యంగా భావించాలని మంత్రి పేర్కొన్నారు.ఏదైనా సాధించాలనే పట్టుదల భగీరథ మహర్షిని చూసే వచ్చిందని.. అందుకే మన పెద్దలు ఏదైనా ప్రయత్నం చేసినప్పుడు భగీరథ ప్రయత్నంలా ఉండాలని చెప్పేవారని తెలిపారు.నేటి తరం యువతకు భగీరథుడు ఆదర్శప్రాయుడని తెలియజేశారు.



# హైదరాబాద్ చేరుకుంటున్న అందమైన భామలు లేత మెరుపు తీగలు



**హైదరాబాద్ చీఫ్ బ్యూరో:మే4 పల్లె వెలుగు** తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమైంది. మే 10వతేదీ నుంచి 31వతేదీ వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న 72 వ మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబు అయింది. హైదరాబాద్ లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణుల రాక ప్రారంభమైంది.మిస్ కెనడాకు సంప్రదాయ స్వాగతం శనివారం రాత్రి మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కాథరిన్ మోరిసన్ హైదరాబాద్ నగరంలోని శంషాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే వివిధ దేశాల సుందరాంగులు ఈ నెల 6 వ తేదీ నుంచి హైదరాబాద్ కు చేరుకుంటారు. శంషా బాద్ విమానాశ్రయానికి చేరుకున్న మిస్ కెనడా కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. దేశ గొప్ప స్వదేశీ వారసత్వాన్ని సూచించే మిస్ కెనడా ఎమ్మా మోరి సన్ కు ప్రపంచ సౌందర్యం, స్థానిక సంప్రదాయాల కలయికను ప్రదర్శించే శాస్త్రీయ నృత్యంతో స్వాగతం పలికారు.

**హైదరాబాద్ లో మిస్ వరల్డ్ అధికారుల మకాం** మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించే వివిధ దేశాల అధికారులు హైదరాబాద్ లో మకాం వేసి మిస్ వరల్డ్ 2025 కోసం ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. హైదరాబాద్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ 2025 పోటీల సన్నాహాల్లో భాగంగా లండన్‌లోని మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్‌పర్సన్, సీఈఓ జూలియా ఎవెలిన్ మోర్లీ హైదరాబాద్ రెండు రోజుల క్రితమే చేరుకున్నారు.

**మిస్ వరల్డ్ ఏర్పాట్లపై సమీక్షలు**

మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించాల్సిన వివిధ ప్రదేశాలు, ఈవెంట్ ప్లానిం గ్, ఈవెంట్ నిర్వహణలో పాల్గొన్న బహుళ విభాగా లు, ఏజెన్సీలతో మోర్లీ సమీక్షిస్తారు.మిస్ వరల్డ్ సంస్థ నుంచి సీనియర్ అధికారి హెన్రిక్ ఫోంటెస్ కూడా వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్ మిస్ వరల్డ్ స్థానిక నిర్వాహక బృందం ఆయన కు కూడా హృదయపూర్వక సాంప్రదాయ స్వాగతం పలికింది.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ.






**బేతంచెర్ల మే 4 ( పల్లె వెలుగు).** బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమేష్ బాబు అధ్యక్షతన పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు హాజరు ఆదివారం పరచడం జరిగింది. ఈ సందర్భంగా బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడమైనది. నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో మెలగి,భార్య పిల్లలు తల్లిదండ్రులతో కలిసి,మంచి జీవనం సాగిస్తూ మంచిగా జీవించాలని, రౌడీ షీటర్ అనే పేరును మార్చుకొని సమాజంలో అందరి లాగా,సుఖ శాంతులతో బ్రతుకు బాట ఏర్పారుచుకోవాలని, గొడవలకు దురంగా ఉంటూ,మనమే మన జీవితాన్ని మార్పు చేసుకొని,మారిన మనిషి అనే పేరు మీరే ఈ సమాజంలో తెచ్చు కోవాలని,హాజరైన కౌన్సిలర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

కర్నూలు జిల్లా... నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

**కర్నూలు పల్లె వెలుగు**....జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.


# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





**కర్నూలు పల్లె వెలుగు**....కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా.... అంజాద్ అలీ,

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శిల్పాకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన అంజాద్ అలీ, మైనార్టీ సెల్ రాష్ట ప్రధాన కార్యదర్శిగా అంజాద్ అలీ,

**ఆత్మకూరు మే 04 పల్లె వెలుగు** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా సైనికుడిలా పనిచేస్తూ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి కి వన్నె తెచ్చేలా ఆ విశ్రాంతి కృషి చేస్తానని మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజాద్ అలీ అన్నారు, ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి కి అంజాద్ అలీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తాను చేసిన సేవలకు గుర్తించి సముచిత స్థానం ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డికి మరియు శిల్పా చక్రపాణి రెడ్డికి రుణపడి ఉంటానని తనపై నమ్మకంతో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం హ ర్షనీయమని పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సమోచిత స్థానం ఉంటుందని మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు, మైనార్టీల సమస్యలపై స్పందిస్తూ మైనార్టీల వ్యతిరేక కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టి మైనార్టీలకు న్యాయం జరిగేలా పోరాడుతానని అన్నారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు, గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలతో మమేకమై పార్టీని మరింత విస్తరింపజేస్తానని అన్నారు, తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎస్వీ మోహన్ రెడ్డి,



మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖన్, పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

# పాపాలు చేశాడు..ఫలితం అనుభవిస్తున్నాడు ఎమ్మెల్యే సోమిరెడ్డి

### తప్పులు చేయడం...పారిపోవడం కాకాణికి అలవాటే ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు చీఫ్ బ్యూరో మే 4 పల్లె వెలుగు** జిల్లా రాజకీయ చరిత్రలో అలాంటి వ్యక్తిని చూడలేదని పొదలకూరులో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి చిక్కడు..దొరకడు.. ఎక్కడున్నాడో తెలియదని హైదరాబాద్ లో కూర్చుని తొడలు కొట్టాడుపోలీసులు పోతే మాయమైపోయాడని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆచూకీ చెప్పిన వారికి కరోనా ప్యాలెస్ ను బహుమతిగా ఇస్తామని కూడా ప్రకటించామన్నారు ఆరేడు పోలీసు బృందాలు దేశమంతా గాలిస్తున్నా కనిపించడం లేదన్నారునిన్న, మొన్నో తన తండ్రి వర్ధంతి కార్యక్రమం ఉందని హైకోర్టులో పిటీషన్ వేశాడు తప్పులు చేశాడు కాబట్టే పిరికిపందలా పారిపోయి.ఎలుకలా కలుగులో దాక్కున్నాడని

మంత్రిగా పనిచేశాడుప్రస్తుతం వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నాడుధైర్యం ఉంటే బయటకు రావాలన్నారు

గతంలో నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల



ఆస్తులన్నాయన్నాడు..అవి ఎక్కడున్నాయో చూపించడు


నకిలీ పత్రాలు తయారుచేసినదానిపై నేను కేసు పెడితే రెండు నెలలు కనిపించకుండా ఎక్కడికో పారిపోయాడన్నారు సుప్రీంకోర్టుకు పోయి కండీషన్ బెయిల్ తెచ్చుకున్నాడని ఇప్పుడు మళ్లీ ఉడాయించాడు అవినీతి, అక్రమాలు, దోపిడీ చేయడమే కాదుతల్లిదండ్రులంటే గౌరవం లేదునోటికి అదుపు లేదన్నారు జిల్లాలో ఎన్నో రాజకీయ కుటుంబాలు ఉన్నాయి... అందరం రాజకీయంగానే పోరాడుకున్నాం కాకాణి గోవర్ధన్ రెడ్డిలా దుర్మార్గమైన భాష మాట్లాడిన రాజకీయ నాయకుడు జిల్లా చరిత్రలోనే లేరు వైసీపీ పాలనలో నాపై 18 అక్రమ కేసులు పెట్టించాడుమొన్న కూడా ఒక కేసులో కోర్టుకు హాజరయ్యాను అధికారం ఉందని ఇష్టారాజ్యంగా పాపాలు చేశాడుఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నాడు అవకాశం ఉన్నప్పుడు 10 మందికి సాయం చేయాలనే ఆలోచన ఉండాలి కానీ క్వార్ట్జ్, గ్రావెల్, ఇసుక దోపిడీ చేస్తామంటే ఎలా భగవంతుడు అన్ని చూస్తున్నాడుతప్పులు చేసిన వారు అనుభవించక తప్పదు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

# ప్రశాంతంగా నీట్ యూజీ పరీక్షల నిర్వహణ

### 98.10 శాతం విద్యార్థులు హాజరు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు పల్లె వెలుగు**...జిల్లాలో నీట్ యూజీ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు..ఆదివారం నగరం లోని సిల్వర్ జూబ్లీ కళాశాల మరియు క్లస్టర్ యూనివర్సిటీ లలో నీట్ యూజీ పరీక్ష లు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు..పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరం లోని 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్ష లు నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 4381 విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10 శాతం విద్యార్థులు నీట్ %ఖ+% పరీక్ష కు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు..

# వెంకటేశ్వరస్వామి ఆలయ భూమి పూజ





## -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె . మే 04 . పల్లె వెలుగు. ):** బనగానపల్లె పట్టణంలో భానుముక్కల శ్రీ కొట్నాల లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి - బీసీ ఇందిరమ్మ దంపతులు పాల్గొన్నారు. భానుముక్కల శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ పున : నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఆలయ పునర్ నిర్మాణం జరిగే సమయాన నేను నియోజకవర్గం నుంచి మంత్రిగా ప్రాతినిథ్యం వహించడం.. ఇది నిజంగానే దైవ సంకల్పం. గత ప్రభుత్వంలో ఈ దేవాలయ పునర్ నిర్మాణంకు నోచుకోకపోవడంతో నేను మంత్రి అయిన తర్వార రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ద ృష్టికి ఈ అంశం తీసుకెళ్లడం జరిగింది. మంత్రి ఆనం రామానారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి త్వరితగతన అనుమతులు ఇవ్వడం జరిగింది. దేవదాయ శాఖ వారి కామన్ గుడ్ ఫండ్ కింద ముఖమండపము రాజగోపురం గ్రానైట్ ఫ్లోరింగ్ నిర్మాణానికి రూ. 3.10 కోట్లు కేటాయించడం చాలా సంతోషించదగ్గ అంశం. అదే సమయంలో గతంలో నేను 2014 లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెంకటేశ్వరస్వామి ఆలయం కోసం రూ. 16 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేయగా అది నేడు దాదాపుగా 31 లక్షలు అయ్యింది. దీంతో కామన్ గుడ్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్ కింద నా సొంత నిధులు నుంచి రూ. 31 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేసామున్నారు. అదేవిధంగా ప్రాకారం, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మరో రూ. 3.5 కోట్లు త్వరలో మంజూరు కానున్నాయి.. దీనికి కూడా తాను తన సొంత నిధుల నుంచి మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ. 31 లక్షలు అందిస్తానని మంత్రి తెలిపారు. మొత్తంగా గుడి నిర్మాణం కోసం తన సొంత నిధుల నుంచి రూ. 62 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించిన మంత్రి. అలాగే నా సతీమణి బీసీ ఇందిరమ్మ పొదుపు చేసుకున్న సొమ్ము రూ. 50 లక్షలతో దేవాలయం విస్తరణలో భాగంగా 6 సెంట్ల భూమిని కొనుగోలు చేసి శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ విస్తరణ కోసం ఇవ్వడం ఆనందం కలిగించింది.. రాజకీయాలకతీతంగా అందరం కలిసి ఈ దేవాలయం నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చిన మంత్రి. దేవాలయం నిర్మాణ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ప్రతీ ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ దేవాలయం పునర్ నిర్మాణంలో ఎటువంటి విఘ్నాలకు తావులేకుండా వేగంగా పూర్తి కావాలని, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు, భానుముక్కల ప్రజలకు ఆ వెంకటేశ్వరస్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. బనగానపల్లె ప్రజల ఆశీర్వాదం వల్ల, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్, కూటమి నేతల సహకారంతో ఈ రోజు నాకు మంత్రి హెూదా దక్కింది. భగవంతుడు దయవలనే ఇవన్నీ సాధ్యమవుతున్నాయన్న మంత్రి. బనగానపల్లె పట్టణ ప్రజలు సహకారం బిసి ఇందిరమ్మ క ృషితో 80% బనగానపల్లె ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడం జరిగింది.



# జిల్లాలో ధాన్యం సేకరణ 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు టార్గెట్ పెంపు



## కొవ్వలి లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి

**దెందులూరు చీఫ్ బ్యూరో , మే 4: పల్లె వెలుగు.** దెందులూరు మండలం కొవ్వలిలో ఆదివారం రైతుల ఆరబెట్టుకున్న ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేసేందుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రైతు సేవ కేంద్రాల్లో దాన్యం సేకరణ లక్ష్యాలను పెంచేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు తగినన్ని టార్పలిన్స్ అందించాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ శని, ఆదివారం వచ్చిన అకాల వర్షాలకు గాను రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో వారి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలిపారు. జిల్లాలో ఇంతవరకు రైతు సేవా కేంద్రాలు ద్వారా 51,32,300 గోనే సంచులను రైతులకు సరఫరా చేసి ఇంతవరకు 2.05 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతుల కోరిక మేరకు పెంచిన లక్ష్యానికి అనగా 0.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యానికి గాను 11.25 లక్షల గోనెసంచాల అవసరం కాగా ప్రస్తుతం 8,95,410 గోనే సంచులు రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పెంచిన ధాన్యం కొనుగోలు లక్ష్యానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రం లో పనిచేస్తున్న సిబ్బంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వచ్చినప్పుడు రైతులకుఎటువంటి అసౌకర్యం కల్పించకుండా ట్రక్ షీట్ నమోదు చేసి రైస్ మిల్లులు పంపాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న అన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి. శివరామమూర్తి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వై భాను ప్రతాప్ రెడ్డి,పలువురు వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# అకుంఠిత దీక్ష, పట్టుదల, ఆశయ సాధన మారుపేరు అపర భగీరథ మహర్షి...



## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కలెక్టరేట్ లో ఘనంగా అపర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

**కడప చీఫ్ బ్యూరో , మే 4 :పల్లె వెలుగు.** అకుంఠిత దీక్ష, పట్టుదల, లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి జీవిత సారాంశం తెలుపుతుందని.. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ.. ఆశయ సాధన, అకుంఠిత దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం.. అపర భగీరథ మహర్షి అని కొనియాడారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు. భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి పెట్టింది పేరని, దీక్షా, సహనానికి ప్రతిరూపమని, ఎంతటి కష్టాన్నినైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే గుణం గల వారిని ఆయన అన్నారు. ఏదైనా పనిని సంకల్పించినప్పుడు అపర భగీరథునితో పోలుస్తారన్నారు. వజ్ర సంకల్పంతో లక్ష్యాలను సాధించాలని...భవిష్యత్ తరాలకు భగీరథ మహర్షి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం కూడా ఆయన బాటలో నడవాలని ఆయన కోరారు. రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ.. భగీరథ మహర్షి సేవానిరతి గొప్పదని, దేశం గర్వించదగ్గ మహనీయులలో ఆయన ఒకరని కొనియాడారు. అలాగే మన జిల్లా వాసి అయిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు సాగు నీరందించాలనే గొప్ప ఆశయంతో.. నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరధుడయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో మరుగున పడిన మహనీయుల ఆశయాలను, భావాలను ఈనాటి యువతరానికి తెలియజేయాలని.. ఇటువంటి కార్యమాలను చేపట్టడం హర్షణీయమన్నారు. ద ృఢ సంకల్పం ఉంటే ఎంత కష్టతరమైన పనైనా సాధించవచ్చునని భగీరథ మహర్షిని చరితం ద్వారా మనం నేర్చుకోవాలన్నారు. అంతేకాకుండా.. పట్టుదల, కష్టానికి మారు పేరుగా గుర్తింపబడిన సగర వంశం, ఉప్పర జాతి ఆవిరావం, భగీరథ జీవిత సారాంశాన్ని క్షుణ?ంగా వివరించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అపర భగీరథ మహర్షి యొక్క అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు గడిచినా మహనీయులను, గొప్పవారిని మర్చిపోకుండా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోష దగ్గ విషయమన్నారు. ఎంత కష్టమైన పనినైనా విజయం సాధించడంలో అపర భగీరథ మహర్షికే చెల్లిందని ప్రశంసించారు. అంతకుముందు భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ, జిల్లా బీసీ వెలారే అధికారి రాజ్యలక్ష్మి, బీసీ సంఘ నేత అవ్వారు మల్లికార్జున, జాతీయ ఎస్టీ, ఎస్సి సంఘం అధ్యక్షులు జెవి రమణ, పూలే విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు రమణయ్య, తొగట రాష్ట్ర స్థాయి అధ్యక్షులు మడక చంద్ర, జిల్లా సగర సంఘం అధ్యక్షులు మాదాసు మురళి, సెక్రెటరీ పైడికాల్వ సుబ్బారాయుడు, మాజీ అధ్యక్షులు రామచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నంపల్లె వెంకటేష్, మైదుకురు ఇంచార్జి మొగలి రామాంజనేయులు, కమలాపురం ఇంచార్జి మాకం భరత్, యువజన అధ్యక్షులు పాపగారి శివ, వివిధ వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ప్రతినిధులు, పలువురు బీసీ కుల సంఘ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి దేవి జ్యోతుల ఉత్సవం



**కొత్తపల్లి పల్లె వెలుగు.** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారి జ్యోతుల ఉత్సవం కార్యక్రమం ఆధివారం భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ముందుగా అమ్మవారిని పూలమాలలు, పట్టువస్త్రాలతో అలంకరించారు. శనివారం రాత్రి 12 గంటల సమయం నుంచి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతులను మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో వెలసిన సోమేశ్వరి స్వామి ఆలయం నుంచి గ్రామ నలుమూలల గ్రామపురో హితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ ఆధ్వర్యంలో మేళతాళాల మధ్యన పురవీధుల వెంట గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం చౌడేశ్వరిదేవి అమ్మవారికి జ్యోతుల సమర్పించడంతో కార్యక్రమం ముగిసింది. అమ్మవారిని దర్శించుకొనేందుకు అధికసంఖ్యలోభక్తులు ప్రత్యేక పూజలు చేసుకొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన నీట్ 2025 పరీక్షలు



**ఏలూరు చీఫ్ బ్యూరో ,మే 4: పల్లె వెలుగు.** ఏలూరు జిల్లాలో 5 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈమేరకు పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.00 గంటలవరకు కొనసాగింది. అయితే విద్యార్థులను 11 గంటల నుంచేకేంద్రంలోకి అనుమతించారు. లోపలికి అనుమతించే క్రమంలోవిద్యార్థినులను క్షుణ?ంగా పరిశీలించారు. జిల్లాలో మొత్తం 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 1,200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఇందులో 1,162 మంది హాజరవగా,మరో 38 మంది పరీక్షకు హాజరుకాలేదు. ప్రభుత్వం జూనియర్ కళాశాల, కోటదిబ్బ పరీక్ష కేంద్రంలో 240 మందికి గాను 232 మంది, కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ పరీక్ష కేంద్రంలో 360 మందికి గాను 347 మంది, సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూల్, ఆర్.ఆర్. పేట, పరీక్షా కేంద్రంలో 240 మందికి గాను 234 మంది,కేంద్రీయ విద్యాలయ, గోపన్నపాలెం పరీక్ష కేంద్రంలో 240 మందికి గాను 235 మంది,ప్రభుత్వం ఉన్నత పాఠశాల, గోపన్న పాలెం, పరీక్షా కేంద్రంలో 120 మందికి గాను 114 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

## సిఎస్ఐ చర్చి స్త్రీల మైత్రి ఎన్నికలలో వీరదాసరి వసుంధర పాల్ ఘనవిజయం.



**బద్వేల్ పల్లె వెలుగు.ప్రతినిధి మే 4** బద్వేలు సిఎస్ఐ సెయింట్ పాల్ టౌన్ చర్చ్ స్త్రీల మైత్రి ఎన్నికలలో వీరదాసరి వసుంధర పాల్ ఘన విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం బద్వేలులోని సీఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చిలో స్త్రీల మైత్రి ఎన్నికలు జరిగాయి. 50 మంది ఓటర్లు ఉండగా వీరదాసరి వసుంధర పాల్, కరాటి సంపూర? ఎన్నికలలో పోటీపడ్డారు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఎన్నికలలో వీరదాసరి వసుంధర పాల్ 35 ఓట్లు సాధించి ఘన విజయం పొందగా, కరాటి సంపూర? 14 ఓట్లు సాధించారు. ఒక్క ఓటు చెల్లుబాటు కాలేదు. దాదాపు 20 సంవత్సరాలనుండి ఎప్పుడూ స్టీలమైత్రి కి ఎన్నికలు జరగలేదు,. ఓటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు. సీఎస్ఐ చర్చిలో ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న పాలకవర్గం కరాటి సంపూర?ను పోటీలో నిలబెట్టగా, గతంలో అధికారంలో కొనసాగి, ప్రస్తుతం ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న వర్గం వీరదాసరి వసుంధర పాల్ ను పోటీలో నిలిపింది. జూలై మాసంలో ఫాస్ట్రేటు కమిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. అనంతరం స్త్రీల మైత్రి ట్రెజరర్ గా పెద్దిటి రోజీ పార్వతి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా సెక్రటరీ, ట్రెజరర్ గా ఎన్నికైన వీరదాసరి వసుంధర పాల్, పెద్దిటి రోజి పార్వతి మాట్లాడుతూ తమపై నమ్మకంతో గెలిపించిన స్త్రీల మైత్రి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మూడేళ్ల కాలంలో సంఘంలో స్త్రీల మైత్రిని అభివ ృద్ధి చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా సాంప్రదాయంగా వస్తున్న ఏకగ్రీవ ఎన్నిక పద్ధతికి ఈసారి తిలోదకాలిచ్చి కోటికి నిలిపినప్పటికీ సంఘ సభ్యులు తమను ఆదరించడం గర్వంగా ఉందన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది: జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

### రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు :జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**ఆచంట చీఫ్ బ్యూరో మే 4, పల్లె వెలుగు.** అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం, రైతుల ఆందోళన చెంద వద్దు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం అకాల వర్షం కారణంగా కల్లాల్లో, రోడ్లు పక్కన ఆరబెట్టిన ధాన్యము తడిసి పోవడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆచంట గ్రామంలో పర్యటించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తగినన్ని గోనే సంచెలను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. మిల్లర్స్ సహకరించాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల్లో తగినన్ని గోని సంచులు రవాణా సౌకర్యములు కల్పించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందరరేలో ఆర్డీవో దాసిరాజు తహసిల్దారు జి.కనకరాజు, ఎంపీఓ నాగరాజు, విఆర్వోలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో రైతులు అధైర్య పడవద్దు





**వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి**

**జిల్లాలో ధాన్యం సేకరణ 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు టార్గెట్ పెంపు**

ఉంగుటూరు, చీఫ్ బ్యూరో మే 4: పల్లె వెలుగు. రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉంగుటూరు మండలం గోపినాథ్ పట్నం రైతు సేవా కేంద్రం వద్ద వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ శని, ఆదివారం వచ్చిన అకాల వర్షాలకు గాను రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో వారి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలిపారు. రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు టార్గెట్ పెంచాలని స్థానిక రైతులు కోరగా, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంతవరకు రైతు సేవా కేంద్రాలు ద్వారా 51,32,300 గోనే సంచులను రైతులకు సరఫరా చేసి ఇంతవరకు 2.05 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతుల కోరిక మేరకు పెంచిన లక్ష్యానికి అనగా 0.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యానికి గాను 11.25 లక్షల గోనెసంచాల అవసరం కాగా ప్రస్తుతం 8,95,410 గోనే సంచులు రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పెంచిన ధాన్యం కొనుగోలు లక్ష్యానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రం లో పనిచేస్తున్న సిబ్బంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వచ్చినప్పుడు రైతులకుఎటువంటి అసౌకర్యం కల్పించకుండా ట్రక్ షీట్ నమోదు చేసి రైస్ మిల్లులు పంపాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న అన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి.శివరామమూర్తి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ రవికుమార్, పలువురు వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలకు పాల్పడితే.. చర్యలు తప్పవు..





**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప, చీఫ్ బ్యూరో మే 4 : పల్లె వెలుగు.

ప్రభుత్వ, ప్రయివేటు భూముల ఆక్రమణకు పాల్పడినట్లు తెలిస్తే... వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరికలు జారీ చేశారు. కడప మండలానికి సంబంధించి దినపత్రకల యందు నందు 02.05.2025 వ తేదిన ప్రచురితమైన "ఖాళీ జాగాయేగా... కాజేద్దాం!", "పాత కడప చెరువు ఆక్రమణ "పాతకడప చెరువు వద్ద రగడ" అన్న శీర్షికల పై విచారణ కొరకై కడప జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ కడప రెవిన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దారు మరియు కార్యాలయ సిబ్బందితో పాతకడప చేరువును 04.05.2025వ తేదీన సాయంత్రము తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ నందు.. పత్రికల యందు ఆక్రమించి గ్రావెల్ తోలియున్నట్లుగా ఆరోపించియున్న భూమి.. పట్టా భూమిగా సర్వే నివేదిక ద్వారా తెలుసుకోవడం జరిగింది. తదుపరి కలెక్టరు సదరు గ్రావెల్ ఎవరు తోలియున్నారోనన్న విషయముపై సమగ్రముగా విచారించి మరియు చెరువు నందు ఎలాంటి ఆక్రమణలు జరిగియున్నాయో.. పూర్తిగా సర్వే చేసి నివేదిక ఇవ్వవలసినదిగా కడప తహసిల్దారు వారిని ఆదేశించియున్నారు. తదుపరి జిల్లా కలెక్టరు చెరువు నంది ఎలాంటి ఆక్రమణలు జరిగినను వారిపై కటినముగా చర్యలు తీసుకోనబడునని అందులో ఎంతటి వారినైనా రైతుల సంక్షేమము కొరకు ఉపేక్షించేది లేదని స్పష్టము చేసియున్నారు. ఇందు విషయమై మరింత లోతుగా విచారించి నివేదిక సమర్పించవలసినదిగా కడప రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు తహసిల్దారు వారిని ఆదేశించియున్నారు.

ఈ కార్యక్రమములో కడప రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ జాన్ ఇర్విన్ గారు, తహసిల్దారు నారాయణరెడ్డి గారు, డిప్యూటీ తహసిల్దారు శివారెడ్డి మరియు సిబ్బంది కలెక్టరు గారి వెంట వున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ... ఎవరైనా ప్రభుత్వ, ప్రయివేటు భూముల ఆక్రమణకు పాల్పడినట్లు తెలిస్తే... ఉపేక్షించేది లేదని, వారు ఎంతటివారైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు.

# వడగళ్లతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురుగుల లాలయ్య**

పల్లె వెలుగు. మే, 05 ( కల్వకుర్తి కాన్స్టెన్సీ) వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఈదురుగాలులు,వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు.

శనివారం మండలంలోని కల్వకుర్తి నియోజకవర్గం వివిధ మండలాలలో అదేవిధంగా వివిధ గ్రామాలలో ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను నష్టపోయారు వెంటనే రైతులను ఆదుకోవాలి , గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు.

పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో

పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# ఎగువ అహోబిలంలో ఘనంగా హనుమంత వాహన సేవ

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 4 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నవాహ్నిక శ్రీ నరసింహ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎగువ అహోబిలం క్షేత్రంలో శ్రీ జ్వాలా నరసింహస్వామి వారు హనుమంత వాహనంపై కొలువు తీరారు. వేద పండితులు వేదమంత్రాలు నడుమ శాస్త్రోక్తంగా శ్రీ స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధులలో శ్రీ స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాన్ని తిలకిస్తూ గోవింద నామస్మరణలు చేశారు.



## మే 5 సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరణ.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీఫ్ బ్యూరో మే 4, పల్లె వెలుగు. మే 5 సోమవారం భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని తెలిపారు.



# కడుపునొప్పి తాళలేక బాలిక ఆత్మహత్య



బనగానపల్లె మే 4 పల్లె వెలుగు. బనగానపల్లె మండల పరిధిలోని ఫతేనగర్ గ్రామానికి చెందిన మద్దయ్య కుమార్తె మమత అనే 16 సంవత్సరాల బాలిక పేడ అలికే పొడి సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పదవ తరగతి వరకు చదువుకున్న మమత ఇంటి వద్దనే ఉంటున్నదని ఆదివారం కడుపు నొప్పి తీవ్రత భరించలేక ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు వివరించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆలయ పునర్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ



బనగానపల్లె మే 4పల్లె వెలుగు. బనగానపల్లె పట్టణం భానుముక్కల లోని శ్రీ కోట్నాల వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ 6 కోట్ల వ్యయంతో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. అర్చకులు వేదమంత్రాల మధ్య బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు శాస్త్రోత్తంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.శ్రీశైల దేవస్థానం,



# సాంస్కృతిక కార్యక్రమాలు



పల్లె వెలుగు.) దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (04.05,2025) శ్రీ భద్రకాళి న ృత్య కళాక్షేత్రం, వరంగల్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఎమఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివపాదమంజీరనాదం, నాగేంద్రహారాయ మహిషాసురమర్దిని, శివ తాండవం, శంభో శివ శంభో, పార్వతీకల్యాణం తదితర గీతాలకు సామల సదాశివుడు, శ్రీవర్షిణి, కీర్తిక, మహిత, వైష?వి తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు



# మట్టి వినాయక విగ్రహాలకు జై కొడదాం

బనగానపల్లె మే 4 పల్లె వెలుగు. బనగానపల్లె పట్టణంలో రానున్న వినాయక చవితి పండుగ ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ముప్పు తెచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు స్వస్తి పలికి మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి సతీమణి శ్రీమతి ఇందిరా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని కొండపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునః నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలను నిమజ్జనం రోజున చెరువల్లో వేయడం ద్వారా నీళ్లు కలుషితమై దాని ప్రభావం మనం తినే ఆహారంపై చూపుతుందని అన్నారు. పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకాన్ని తగ్గించేందుకు ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలని వాడాలని గణేష్ మండల కమిటీ తీర్మానించిందని అన్నారు. ఇదే సందరరేగా పట్టణంలో కూడా ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లలో వినాయక చవితి రోజున వినాయక ప్రతిమలను కొలువుంచి పూజలు చేయటం ఆచారంగా ఉందని అన్నారు. అయితే ఈ ఏడాది తాను సొంత ఖర్చుతో అందరికీ అవసరమైన చిన్న వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కైప చెరువు వద్ద శాశ్వత వినాయక ఘాట్ నిర్మాణం చేప ట్టా లని కోరగా ఆయన తప్పకుండా తన సతీమణి ఇందిరమ్మ కోర్కె నేరవేరుస్తానని హామీ ఇచ్చారు.



# ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం.







**గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం.**
**హైటెక్ తరహాలో ఆరు నెలలో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు.**
**ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన కొనసాగింపు.**
**రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**
**ములుగు జిల్లా కేంద్రంలో 4.80 కోట్లతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క..**

ములుగు జిల్లా బ్యూరో : మే 4 ( పల్లె వెలుగు

ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందరరేగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989 లో నిర్మించగా ప్రస్తుతం బస్టాండ్ పరిస్థితి బాగాలేదని సోదరీమణి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపితం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని, ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు వచ్చిందని, దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిన అనంతరం ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడు గా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని, జిల్లా కేంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా సుందరిమణులు రామప్పను సందర్శించనున్న దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నూతన బస్టాండు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఆర్డీవో వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్లు జ్యోత్స్న, రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పట్టుదలకు ప్రతిరూపం శ్రీ భగీరథ మహర్షి.. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

### -శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ



బనగానపల్లె మే 4 పల్లె వెలుగు

భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతిరూపమని, తన కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చిన మహనీయుడని రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజ నిర్వహించారు. మంత్రికి బనగానపల్లె సగర (ఉప్పర) సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బిసి శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సగరుల కులదైవమైన శ్రీ భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరపాలని ప్రకటించిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈరోజు శ్రీ భగీరథ మహర్షికి అధికారికంగా పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. సగర కులస్తులందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. భగీరథ ప్రయత్నం అనే మాట కూడా పట్టు వదలని సంకల్పంతో అనుకున్నది సాధించిన శ్రీ భగీరథ మహర్షి వల్లనే వచ్చిందని అన్నారు. శ్రీ భగీరథ మహర్షి తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి కలిగించేందుకు శివుని గురించి తపస్సు చేయగా పరమశివుడు గంగాదేవిని తన జటాజూటంలో బంధించి భగీరథుని ప్రార్థనతో ఒక పాయను నేలపైకి వదిలాడని అన్నారు. ఆ విధంగా శ్రీ భగీరథ మహర్షి గంగను భూమిపైకి తెచ్చి అందరికీ ఆరాధ్య దైవంగా మారాడని అన్నారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఇక్ష్వాకు వంశానికి చెందిన శ్రీరాముని వారసులుగా సగర ఉప్పరులు శ్రీ భగీరథ మహర్షిని తమ కులదైవంగా పూజిస్తున్నారని అన్నారు. సగరుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందరరేగా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డికి శ్రీ భగీరథ మహర్షి జ్ఞాపకం అందజేసి శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గసగరఉప్పర సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీసంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం






**-కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతు రాజకీయాలు చేయడం తగదు**
**- రాహుల్ గాంధీ గారి పోరాటం తోనే నరేంద్ర మోదీ కులగణ ప్రకటన చేశారు**
**- ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం**
**- మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క కు గాజా మాల తో ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**- ములుగు లీల గార్డెన్లో జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ డాక్టర్ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో : మే 4 ( పల్లె వెలుగు

ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీ గా లీల గార్డెన్ లో జరిగిన సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తుందని ఇది దుర్మార్గమైన ఆలోచన చేస్తోందని ఆరోపించారు. ఈ చర్యతో దేశ విఛిన్నానికి దారితీస్తున్నారన్నారు. దేశ నిర్మాణం ఉన్నతంగా జరగాలని కాంగ్రెస్ కోరుకుంటోందని పేర్కొన్నారు. దేశంలోని వనరులు, సంపద దేశ ప్రజలందరికీ సమానంగా పంచాలన్నారు. బహుళజాతి సంస్థల కోసం ఆలోచిస్తున్నారే తప్ప దేశ ప్రజల కోసం బీజేపీ ప్రభుత్వం ఆలోచించడం లేదని ఆయన అన్నారు

**మంత్రి సీతక్క మాట్లాడుతూ** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని మంత్రి సూచించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, ఆప్రజాస్వామిక నిర?యాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని సీతక్క అన్నారు

ఈ కార్యక్రమములో మాజీ శాసన సభ్యుడు పొదెం వీరయ్య. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఇంచార్జీలు కైలాష్ నేత సాంబయ్య జిల్లా గ్రంథమాల సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చలో వరంగల్ సభ విజయవంతమైన సందరరేగా మైసిగండి మైసమ్మ తల్లి మొక్కు తీర్చుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు జెనిగల మహేష్ యాదవ్



పల్లె వెలుగు 05( కల్వకుర్తి కాన్స్టెన్సీ ) కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్ ఈరోజు మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు ఇటీవలన తెలంగాణ తొలి ఉద్యమకారుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వహించిన చలో వరంగల్ సభ విజయవంతమైన సందరరేగా ఈరోజు మైసిగండి మైసమ్మ తల్లి దర్శించుకుని మొక్కు తీర్చుకోవడం జరిగింది అదేవిధంగా వచ్చే స్థానిక ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని ఆ దేవుని మనసూార్తిగా కోరుకున్నానని ఈ సందరరేగా తెలియజేశారు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు సిద్ధంగా ఉండాలని వచ్చే స్థానిక ఎలక్షన్లో విజయం మనదే ఉండాలని ఈ సందరరేగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి అఖిల్ పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ ముక్తాల శేఖర్ జన్మదిన వేడుకలు



పల్లె వెలుగు మే,05(కల్వకుర్తి కాన్స్టెన్సీ) ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ ముక్తాల శేఖర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ నరసింహ బోకే పూలమాల శాలువాతో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముక్తాల శేఖర్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదులపల్లి శ్రీను,దేవేందర్,నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాం.





## కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షలు బీమా పరిహారం అందజేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.

మహానంది మే 4 పల్లె వెలుగు– తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు,చంద్రబాబు నాయకత్వంలో ఎప్పుడు అండగా ఉంటామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మహానంది మండలం ఆర్ ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన కార్మికుడు మన్నెం నాగరాజు మృతి చెందడంతో,వారి కుటుంబానికి చంద్రన్న బీమా రూ.5 లక్షల నగదును అందజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ల చొరవతో బీమా నగదును అందజేశామన్నారు.కార్యకర్తల సంక్షేమం,భద్రతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు.కార్యకర్తలు, నాయకులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందరరేగా ఎమ్మెల్యేను బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,సర్పంచ్ అస్లాం భాషా,టీడీపీ నేతలు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ క్రాంతి కుమార్ యాదవ్,పాశం శ్రీనివాసులు,కాకర్ల శివ,రవి స్వామి, జనార్ధన్ రెడ్డి,జనసేన నాయకులు మారెడ్డి రామయ్య,నల్లబోతుల మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపల్ సువర్ణ



నాగల్ గిద్ద మండలం మే /3/పల్లె వెలుగు నాగల్ గిద్ద మండల పరిధిలోని మోర్గి మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశించడానికి పదోతరగతి ఉత్తీరు?లైన అభ్యర్థుల నుండి ఈ నెల 05 నుండి 20 తేదీ వరకుఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ సువర? ఆదివారం తెలిపారు..

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా వార్షిక గంగా పుష్కరోత్సవం




మహానంది మే 04 పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా వార్షిక గంగా పుష్కరోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు గంగాదేవి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రాజగోపురం వద్ద గణపతి పూజ,పుణ్యాహవాచనం, చేసి,గంగాదేవికి విశేష ఉపచారములు నిర్వహించి,వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి రుద్రగుండం (నంది తీర్థం) కోనేరులో విశేష అభిషేకాలు,అలంకార హారతులు చేపట్టి గంగాదేవికి సంకల్ప స్నానం చేయించారు. అనంతరం వేలాదిమంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ సందఠరేగా ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ మహానంది పుణ్యక్షేత్రంలో వైశాఖ శుద్ధ సప్తమి నాడు చేసే పవిత్ర స్నానం సర్వపాపహరణం అని అన్నారు. సాక్షాత్తు గంగాదేవి ఈరోజున మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిందని

పురాణ ఇతిహాసాలలో చెప్పబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లాలో ప్రశాంతంగా ఎన్టీఏ నీట్ -2025 పరీక్ష
## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
## 2311 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు

కడప చీఫ్ బ్యూరో , మే 4 :పల్లె వెలుగు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల్లో ఎన్టీఏ నీట్ – 2025 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప, ప్రొద్దుటూరు లోని మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో 2371 మంది విద్యార్థులు ఎన్రోల్ చేసుకోగా, 2311 మంది హాజరుకాగా, 60 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారు. కడప నగర పరిధిలోని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్), మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎం సి హెచ్ ఎస్ మెయిన్స్, అన్నమయ్య సర్కిల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, వై ఆర్ జెడ్పిహెచ్ స్కూల్ (గర్ల్స్)..ఆరు పరీక్ష కేంద్రాల్లో ఎన్రోల్ చేసుకున్న 1839 విద్యార్థుల్లో 1788 మంది హాజరు కాగా, 51 మంది ఆబ్సెంట్ అయ్యారు. ప్రొద్దుటూరు పరిధిలో అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్, (మెయిన్), వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ..రెండు కేంద్రాల్లో ఎన్రోల్ చేసుకున్న 532 మంది విద్యార్థుల్లో 523 మంది హాజరు కాగా 09 మంది గైహాజర్ అయ్యారు.

# ఈ నెలలోనే టీడీపీ 'మహానాడు ఏర్పాట్లు ప్రారంభం



కడప జిల్లా పల్లె వెలుగు ప్రతినిధి మే 4 ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఏటా టీడీపీ నిర్వహించే 'మహానాడు' కార్యక్రమానికి వేళయింది. కడప జిల్లా పబ్బాపురంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. మరో 3 రోజుల్లో సభా వేదికకు పార్టీ అగ్రనేతలు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 10 లక్షల మందిని సమీకరించాలని టీడీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారు. అధికారం చేపట్టిన తర్వాత తొలి మహానాడు కావడంతో ప్రతిషా'త్మకంగా నిర్వహించాలని టీడీపీ భావిస్తోంది. బి

# ఇంటి యజమానికి ఐదు లక్షణాలు ఉండాలి.

**-కుటుంబ పెద్దకు ఈలక్షణాలు లేకపోతే కుటుంబం చెల్లాచెదురుగా ఉంటుంది.**

మంత్రాలయం మే04 పల్లె వెలుగు (ప్రతినిధి) ఆ ఐదు లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈపుకార్లను నమ్మకూడదు కుటుంబ పెద్ద ఎప్పుడూ పుకార్లను నమ్మకూడదని చెబుతున్నాడు. వాస్తవ పరిస్థితి తెలియకుండా ఎవరి మాటలకూ ప్రభావితం కావడం ఇంటి యజమానికి మంచిది కాదు. కుటుంబ పెద్ద మోస పూరితంగా ఉంటే, అతని కారణంగా ఇతరుల మనస్సులలో కూడా అపార్థాలు తలెత్తవచ్చు. కాబట్టి, ఇంటియజమాని సత్యాన్ని తెలుసుకోవడానికి ఇంటి సభ్యులతో స్పష్టంగా మాట్లాడాలి. తన స్వంత ఆలోచనల గురించి కూడా స్పష్టంగా ఉండాలి. కుటుంబ పెద్ద ఎవరి ప్రభావానికి గురి కాకపోతే లేదా ప్రభావితం కాకపోతే ఇంట్లో సామరస్యం ఉంటుంది. డబ్బు నిర్వహణలో నైపుణ్యం ఇంటి యజమాని ఎల్లప్పుడూ డబ్బు నిర్వహణలో నైపుణ్యం కలిగి ఉండాలి. కుటుంబ పెద్ద అనవసరంగా డబ్బు ఖర్చు చేస్తే, పనికిరాని వస్తువులపై డబ్బు, సమయాన్ని వ ృధా చేస్తే, కుటుంబం మొత్తం పేదరికంలో ఉంటుందని చాణక్య చెప్పాడు. కుటుంబ పెద్ద ప్రతి పైసాకు లెక్క చెప్పాలి, తప్పుడు పనులకు ఖర్చు చేయకూడదు. ఇంటిలోని వారికి కూడా దాని గురించి అవగాహన కల్పించాలి. ఇంటి యజమాని సంపదను సరిగ్గా నిర్వహించ గలిగితే, ఆ ఇంట్లో ఎల్లప్పుడూ శ్రేయస్సు ఉంటుంది. కుటుంబ సభ్యుల మధ్య వివక్ష చూపవద్దు కుటుంబ పెద్ద కుటుంబ సభ్యుల మధ్య ఎప్పుడూ వివక్షచూపకూడదు. కుటుంబంలోని ప్రతి సభ్యుడిని సమానంగా చూడాలి. ఇద్దరు సభ్యుల మధ్య ఎప్పుడైనా అభిప్రాయ భేదం వస్తే, ఆసమస్యను ప్రశాంతమైన మనస్సుతో పరిష్కరించుకోవాలి. క్రమశిక్షణ ఇంటి యజమాని ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలి. ఇంటి పెద్ద క్రమశిక్షణ పాటించకపోతే అది కుటుంబంలోని ఇతర సభ్యులపై కూడా చెడు ప్రభావం చూపుతుంది. మరోవైపు, కుటుంబ పెద్ద క్రమశిక్షణతో ఉంటే, అతను ఇతరులు తప్పు చేయకుండా ఆపగలడు. కుటుంబంలోని ఇతర సభ్యులలో మెరుగుదల తీసుకురాగలడు. చాణక్యుడి ప్రకారం, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి ప్రతి పరిస్థితిలోనూ తనను తాను నిర్వహించు కోగలడు. అలాంటి వ్యక్తులు జీవితంలో కూడా విజయం సాధిస్తారు. నిర?యం తీసుకునే సామర్థ్యం ఇది కుటుంబ పెద్దకు చాలా ముఖ్యమైన గుణం. కొన్ని సార్లు, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కుటుంబ పెద్ద కొన్ని నిర?యాలు తీసుకోవలసి ఉంటుంది. కానీ అది కుటుంబ సభ్యులకు నచ్చకపోవచ్చు. అయితే, అలాంటి నిర?యాలు తీసుకోవడం అవసరం. కాబట్టి ఏ సభ్యునికి ఏది సరైనదో, ఎప్పుడు ఏమి చేయాలో నిర?యించుకునే సామర్థ్యం ఇంటి అధిపతికి ఉండాలి.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో ఉచితవైద్య శిబిరం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 4 పల్లె వెలుగు రోటరీ క్లబ్ సమావేశం ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో ఆదివారం నాడు క్లబ్ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందఠరేగా . రోటరీ క్లబ్ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ ఇటీవల క్లబ్ చేసిన సేవా కార్యక్రమాల గురించి అలాగే రోటరీ క్లబ్బు గవర్నర్ సాధు గోపాలక ృష? ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సమావేశానికి రావడం తదితర అంశాల గురించి వివరించారు క్లబ్బు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు మరియు ఇతర కార్యక్రమాలను గురించి క్లుప్తంగా తెలిపారు.. రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్లు ప్రిన్సిపల్ శంకర్ రెడ్డి, వై పాపిరెడ్డి, బ్యాంకు బాలిరెడ్డి, సుబ్బారెడ్డి ప్రముఖ పారిశ్రామిక వేత టీఎంసీ వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి,దేవి శెట్టి హరీష్ బాబు, శబరి సత్యం, అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి,ఎలిశెట్టి సురేష్ బాబు, పోలేపల్లి సత్యనారాయణ, బైసాని రవి ప్రకాష్, మాటీవీ ప్రసాద్. పాల్గొన్నారు ఈ సందఠరేగా సభ్యులసలహాలు సూచనలు జరగబోయే కార్యక్రమాల గురించి వివరించారు.



# అమరావతి ఒక నగరం కాదు, అది ఒక కల నిజమవుతోంది.

**మంత్రాలయం మే 04**పల్లె వెలుగు **(ప్రతినిధి)** కొత్త అమరావతి, కొత్త ఆంధ్రా కనిపించవచ్చు. అభివ ృద్ధి చెందిన భారతదేశం యొక్క శక్తి అమరావతిలో కనిపిస్తుంది. ఈరోజు ప్రారంభించిన అభివ ృద్ధి పనులు మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయి మరియు ఆంధ్రప్రదేశ్ వ ృద్ధిని వేగవంతం చేస్తాయి అని ప్రధాని మోదీ అన్నారు. దేవతల రాజధానిఅమరావతి. ఆంధ్రుల రాజధాని కూడా అమరావతే అని ఆయన అన్నారు. అమరావతి – కొత్త రాజధాని

2014లో రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధానిగా నియమించారు. యుకేకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఫోస్టర్ అండ్ పార్టనర్స్ రూపొందించిన మాస్టర్ ప్లాన్, విజయవాడ మరియు గుంటూరు మధ్య 217.23 చదరపు కిలోమీటర్లలో సమగ్ర అభివ ృద్ధిని ఊహించింది. సింగపూర్ సూార్తితో, స్థిరమైన నగరంని ఈబస్సులు, వాటర్ టాక్సీలు, మెట్రోలు మరియు సైకిళ్ల ద్వారా అనుసంధా నించాలని ప్రణాళిక చేయబడింది. నగరాన్ని రాజధానిగా మార్చే ప్రాజెక్టులో అధికారులు, శాసనసభ్యులు మరియు రాష్ట్ర సచివాలయ సిబ్బంది కోసం ఫ్లాట్ల నిర్మాణం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రు58 వేల కోట్ల విలువైన మౌలికసదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ, రాజధానిఅమరావతిని తిరిగి ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు కలల ప్రాజెక్ట్ అయిన అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణ కూడా ఉంది. గత జగన్ మోహన్ రెడ్డి నేత ృత్వంలోని పరిపాలనలో నిలిచిపోయిన అమరావతి అభివ ృద్ధి, ప్రధానమంత్రి రు 49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు పునాది వేయడంతో పునరుద్ధరించ టానికి సిద్ధంగా ఉంది. ఈప్రాజెక్టులలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, పరిపాలనా భవనాలు మరియు నివాస గ ృహాల నిర్మాణం ఉన్నాయి. రాజధాని నగర సంస్థలు, జాతీయ రహదారులు, రైల్వే అప్‌గ్రేడ్‌లు మరియు రక్షణ సంబంధిత సంస్థాపనలు సహా 94 ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేసినట్లు పిటిఐ నివేదించింది. పిటిఐ నివేదిక ప్రకారం, గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నగరంలో భూగర ేయుటి లిటీలు మరియు అధునాతన వరద నిర్వహణ వ్యవస్థలతో కూడిన 320 కి.మీ పొడవైన ప్రపంచ స్థాయి రవాణా నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న మౌలిక సదుపాయాలు మరియు వరద ఉపశమన ప్రాజెక్టులకు ప్రధానమంత్రి పునాదులు వేశారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నగరం అమరావతి అంతటా సెంట్రల్ మీడియన్లు, సైకిల్ ట్రాక్‌లు మరియు ఇంటిగ్రేటెడ్ యుటిలిటీలతో కూడిన 1,281 కి.మీ రోడ్లను ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కవర్ చేస్తాయి.

# చౌకబారు విమర్శలను తిప్పికొట్టండి

ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తోందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. దాని దుష్ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపిచ్చారు. 11 నెలల్లోనే స్పష్టమైన మార్పులు చూపించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించామన్నారు. గుజరాత్‌లో సుస్థిర ప్రభుత్వం ఉండడంతో వేగంగా అభివ ృద్ధి చెందుతోందని, అదే మోడల్ ఆంధ్రలోనూ అమలవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆదివారం ఆయన టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలతో టెలికానారేన్స్ నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్నామని.. పాఠశాలలు తెరవడానికి ముందే జూన్ మొదటి వారంలో తల్లికి వందనం కింద.. చదువుకునే పిల్లలకు రూ.15 వేలు అందిస్తామని స్పష్టం చేశారు. సూపర్–6 హామీలు అమలు చేయడంతోపాటు ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తున్నామన్నారు. 'కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కో–ఆపరేటివ్, ఏఎంసీ ఛైర్మన్ల నామినేటెడ్ పదవుల్లో అధిక శాతం భర్తీ చేశాం. మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. సామాజిక న్యాయం పాటించి పదవులకు ఎంపిక చేస్తున్నాం. పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్ర కమిటీలు మినహా అన్నిటి నియామకాలు ఈ నెల 18 నాటికి పూర్తవ్వాలి. ఈసారి మహానాడు కడపలో 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. ఆ తర్వాత రాష్ట్ర కమిటీని పూర్తి చేస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలి. ప్రభుత్వానికి ఇచ్చినంత ప్రాధాన్యం పార్టీకి కూడా ఇస్తున్నా' అని తెలిపారు.

**అమరావతి సభ భేష్..** అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగిందన్న చంద్రబాబు.. సభ విజయవంతానికి క ృషి చేసిన కార్యకర్తలు, నాయకులందరినీ అభినందించారు. 'ప్రధాని మోదీ రాష్ట్రానికి గతంలో చాలాసార్లు వచ్చినప్పటికీ ఈసారి వాటన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగింది. రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమంతో దేశం, ప్రపంచం ద ృష్టి అమరావతిపైకి మళ్లింది. మూతబడే స్థితిలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి.. కేంద్రం రూ.11,400 కోట్లు కేటాయించేలా చేశాం. ఉత్తరాంధ్రవాసుల కల రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బీపీసీఎల్, ఆర్సెలార్ మిట్టల్, సీమలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్స్, ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకుంటున్నాం. లేపాక్షి–కొప్పర్తి కారిడార్ తీసుకొస్తాం. ఇటీవల 11 నియోజకవర్గాల్లో ఎంఎసఎంఈ పార్కులు ప్రారంభించాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తాం. ప్రతి నెలా 1వ తేదీనే పేదలకు పింఛన్లు ఇస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. దీపం–2 కింద కోటి మందికి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకంలో భాగంగా కుటుంబానికి రూ.20 వేలు ఇచ్చాం' అని వివరించారు.

**క్రియేటర్ ల్యాండ్‌పై సీఎం హర్షం** క్రియేటివ్ ల్యాండ్ ఏసియాతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తంచేశారు. చరిత్రాత్మక ఎంవోయూ ద్వారా దేశంలోని మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను అమరావతిలో నెలకొల్పనున్నట్లు 'ఎక్స్'లో తెలిపారు. దీని ద్వారా 25 వేల ఉద్యోగాలను స ృష్టించడంతోపాటు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను గణనీయంగా ఆకర్షించడమే లక్ష్యమన్నారు. అమరావతిలో భారతదేశ స ృజనాత్మక పరిశ్రమకు ఇది ఉత్తేజకరమైన పరిణామమని.. సినిమా, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్, ఏఐ ఆధారిత కంటెంట్‌పై ద ృష్టి సారించి, స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు క్రియేటర్ ల్యాండ్ దోహదపడుతుందన్నారు.




# జనసేన పార్టీ విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం

సి బెళగల్ పల్లె వెలుగు మే 4 సి బెళగల్ మండలం లో ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు చింత సురేష్ బాబు సూార్తితో కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో విస్త ృత స్థాయి ఆత్మీయ సమావేశ కార్యక్రమం ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు విక్రమ్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విక్రమ్ కుమార్ మాట్లాడుతూ మన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన క్షణం నుండి పట్టుదలతో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు, సహాయ కార్యక్రమాలు చేపట్టారు అదే క్రమంలో ఆయన చేస్తున్నటువంటి క ృషిని, పోరాటపాటిమని, పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, అనుసరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకంతా మనమందరం కలిసి సంసిద్ధం అవ్వాలని నాయకులకు మరియు కార్యకర్తలకు భరోసా నింపే దిశగా ఈ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది కావున ప్రతి గ్రామంలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ నాయకులు రాయలసీమ జోన్ 2 కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ సి లక్ష్మన్న, కాశపోగు క ృష? బాబు, యువరాజ్ నాగరాజు యాదవ్, పవన్, సోమశేఖర్ ఆంజనేయులు మహానంద రెడ్డి, బాలు ఫరూక్, అహ్మద్ భాషా, దౌల భాష, మధుసూదన్, సంధ్య డేవిడ్, జయన్న క ృష?మూర్తి పేమార లక్ష్మణ్, మరియు జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొని విజయవంతం చేశారు.

